# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు మంజూరు

- రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో నిధులు మంజూరు

- వంతెన నిర్మాణంపై ముందే చెప్పిన వార్త



మంథని - ప్రభాతవార్త: నియోజకవర్గం కేంద్రమైన మంథని పట్టణ శివారులోని గోదావరి నదిపైన వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 125కోట్లు శనివారం మంజూరు చేసినట్లు సమాచారం.

16లో...

## రెండు గ్యారెంటీల అమలకు
# కసరత్తు



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అర్హులైన పేదలందరికి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు లోబడి 60 రోజులైన గడవక ముందే అంచలెంచలుగా ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. అందులో భాగంగానే ఈ నెల చివరికల్లా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల లోపే విద్యుత్ వినియోగించే వినియోగదారులకు ఉచిత విద్యుత్తును మార్చి మొదటి వారం నుండి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్నది.

**ఈ నెల ఆఖరి నుండి అమలు**

**గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం**

2లో..

## జనం వీడి.. వనంలోకి



- ప్రశాంతంగా ముగిసిన వనదేవతల జన జాతర
- గిరిజన సంప్రదాయాలతో వనదేవతలను తరలించిన కోయ పూజారులు
- పోలీసు బందోబస్తు నడుమ వనదేవతల తరలింపు
- అమ్మవార్ల వన ప్రవేశంలో పాల్గొని వేలాది భక్తులు
- నాలుగు రోజుల్లో వనదేవతలను దర్శించుకున్న లక్షలాది భక్తులు

2లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ జనగామ ఆధ్వర్యంలో గోదావరిఖని స్థానిక గోదావరి నది తీరాన గత నాలుగు రోజులుగా జరిగిన వనదేవతల జన జాతర శనివారం రాత్రి అమ్మవార్ల వనప్రవేశంతో ముగిసింది. 21న ప్రారంభమైన వనదేవతల జాతర శనివారం వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది.

## మంథనిలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం



2లో...

**పదవులు కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు**

మంథని - ప్రభాతవార్త: రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అధికారం నుండి అవిశ్వాసం ద్వార తొలగించే క్రమంలో మంథని డివిజన్‌లో రెండు స్థానిక సంస్థల చైర్మన్లను అవిశ్వాసంతో తొలగించే పనిని కాంగ్రెస్ నాయకులు విజయవంతంగా పూర్తి చేశారు.

## కొండగట్టు అంజన్న సొమ్ముకు
# రక్షణ ఎక్కడ..?

- అంజన్న ఆలయంలో అవినీతి నీడలు
- అంజన్న ఖాతాకు చేరని రూ. 37,90 లక్షలు
- టెండర్ దారుల సొమ్ములెక్కల్లో గోల్ మాల్
- ఆలయ ఉద్యోగికి మెమో ఇచ్చిన ఈవో వెంకటేష్



2లో..

మల్యాల, ప్రభాత వార్త: కొలిచే భక్తులకు కొంగు బంగారం.. కోరిన వరాలు ఇచ్చే కొండగట్టు అంజన్న సొమ్ముకు రక్షణ లేకుండా పోయింది. శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గతేడాది అంతర్రాష్ట్ర దొంగల ముఠా దోపిడికి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# జనం వీడి.. వనంలోకి

మొదటి పేజీ తురువాయి..





సమ్మక్క సారలమ్మల జాతరకు ఏటేటా దర్శనార్థం వచ్చే భక్తులు సంఖ్య పెరుగుతూనే వస్తుంది. ప్రతి రెండేళ్ల కోసారి జరిగే ఈ జాతరకు కేవలం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచే కాకుండా రామగుండం, యైటింక్లయిన్‌కాలనీ, అంతర్గాం, కమాన్‌పూర్, మంథని, ముత్తారం, మంచిర్యాల జిల్లాలోని సమీప ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలివచ్చారు. అలాగే ఈ సారి కూడా గతంలో కంటే ఎక్కువగానే భక్తులు వచ్చినట్లు జాతర కమిటీ నిర్వహకులు తెలుపుతున్నారు. సుమారు 3, 4లక్షల పైచిలుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చినట్లు జాతర కమిటీ నిర్వహకులు తెలిపారు. స్థానిక గోదావరి వద్ద జరిగిన ఈ జాతర మొదటి రోజు సారలమ్మ, పైడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెలకు చేరుకోగా, రెండవ రోజు సమ్మక్క గద్దెకు చేరింది. ప్రతి సారిలాగేనే ఈ సారి కూడా మేడారం నుంచి ప్రత్యేక కోయ పూజారులు స్థానిక జనగామ నుంచి కంకవనంతో అమ్మవార్లను గోదావరి తీరాన ఉన్న



సమ్మక్క, సారలమ్మ గద్దెలకు చేర్చారు. అమ్మవార్ల గద్దెలకు చేరుకోవడంతో ఒక్కసారిగా భక్తులు సంఖ్యగా విపరీతంగా పెరిగిపోయింది. మొదటి రెండు రోజులు భక్తులు సంఖ్య వేల సంఖ్యలో ఉండగా, అమ్మవార్లు గద్దెలకు చేరుకోవడం ఒక్కసారిగా భక్తుల సంఖ్య లక్షకు చేరింది. దీంతో జాతర జరిగే ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాలతో పెద్దపల్లి డిసిపి ఎం.చేతన నేతృత్వంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, గోదావరిఖని వన్‌టౌన్, టూటౌన్ సిఐలు ప్రసాద్ రావు, ప్రమోద్ రావుల ఆధ్వర్యంలో సాయుల బలగాలు గట్టి పోలీసు బందోబస్తును చేపట్టాయి. నాలుగు రోజుల పాటు జాతర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా నీడలో జాతరను కొనసాగించారు. చివరి రోజు సాయంత్రం వరకు భక్తులు తాకిడి విపరీతంగా కొనసాగింది. సాయంత్రం వేళ కోయ పూజారులు గిరిజన సంప్రదాయంలో వనదేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించి, డప్పు చప్పులు, బూరెలు ఊదుతూ గిరిజన సంప్రదాయంతో అమ్మవార్లను వనప్రవేశానికి తరలించారు. అమ్మవార్లు గద్దెల నుంచి బయలు దేరి వెళ్తుండగా, భక్తులు వేల సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవార్లను పోలీసు బందోబస్తు నడుమ కోయ పూజారులు స్థానిక జనగామలోని వనంలోకి తరలించారు. అమ్మవార్ల వనప్రవేశంతో రెండేళ్ల కోసారి జరిగే ఈ సమ్మక్క సారలమ్మ జాతర ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా జాతరకు సంబంధించిన వచ్చిన హుండీ లెకి ్కంపును ఈ నెల 26న సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక బి గెస్ట్‌హౌస్ పక్కన గల సారలమ్మ గుడిలో లెక్కించడం జరుగుతుందని, సభ్యులు, భక్తులు సకాలంలో పాల్గొని సహకరించాలని జాతర ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో కోరారు.

# మంథనిలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

మొదటి పేజీ తురువాయి..



డివిజన్ కేంద్రమైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న జడీ ్ప చైర్మన్ పుట్ట మధు సతీమణి పుట్ట శైలజతో పాటు వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌ను మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి పదవినుండి తొలగించారు. మంథని మున్సిపాలిటిలో 13మంది కౌన్సిలర్లకు గాను కేవలం 2 మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. ఇక్కడ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీనుబాబు సూచనల మేరకు డిసిసి అధికార ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తనదైన శైలిలో రాజకీయ తంత్రం నిర్వహించి బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన 7గురు కౌన్సిలర్లను కాంగ్రెపార్టీలోకి తీసుకవచ్చి చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన అవిశ్వాసం నోటీసు ఇప్పించి అవిశ్వాస ప్రక్రియలో అవిశ్వాసానికి అనుకూలంగా ఓటువేసి బిఆర్‌ఎస్ పార్టీ నాయకత్వం మంథని మున్సిపల్‌లో లేకుండా చేశారు . అదేవిధంగా ముత్తారం మండల సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డిపైన డైరక్టర్లు 10మంది పెట్టిన అవిశ్వాసం శు క్రవారం నెగ్గటంతో ఇక్కడ బిఆర్‌ఎస్ అధికారం కోల్పోయింది. దీనితో మంథని డివిజన్‌లో రెండు బిఆర్‌ఎస్ స్తానిక సంస్థలను ఆపార్టీ కోల్పోవలసి వచ్చింది. ఈ రెండింటిలో అవిశ్వాసంలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులే కీలకంగా వ్యవహరించటం విశేషం. కాగా ముత్తారం సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డిని, వైస్ చైర్మన్ రమణారెడ్డిలపైన అవిశ్వాసం పెట్టి వారిని పదవినుండి తొలగించటంలో మాజీ జడీ ్పటీసీలు నాగినేని జగన్‌మోహన్‌రావు, చొప్పరి సదానందం, మండల పార్టీ అద్యక్షుడు బాలాజీ, మద్దెల రాజయ్య కీలక భూమిక పోషించారు.

# కొండగట్టు అంజన్న సొమ్ముకు రక్షణ ఎక్కడ..?

మొదటి పేజీ తురువాయి..



ఇటీవల హుండీ లెక్కింపుల్లో చేతివాటాలతో ఆలయానికి చెందిన వారే పట్టుబడడం ఆలయ ప్రతిష్టకు మచ్చగా మారగా, తాజాగా ఆలయానికి చెందిన ఓ బాధ్యత గల ఓ ఉద్యోగి స్వామివారి ఆలయంలో 2023 - 24 గాను టెండర్ ద్వారా హక్కులు పొందిన వ్యాపారస్థులు చెల్లించిన సొమ్మును రూ. 37,90 లక్షలు పక్కదారి పట్టించిన వైనం కలకలం రేపుతుంది. వందల దూరం నుండి భక్తిశ్రద్ధలతో కొండగట్టుకు వచ్చి భక్తులు స్వామివారిని తరలించుకుంటుండగా అంజన్న ఆలయంలో మాత్రం కొందరు ఉద్యోగులు అక్రమాలకు తెరలేపి అవినీతి సామ్రాజ్యం ఏలుతున్నట్లు ప్రచారం సాగుతుంది. ఎంతో విశ్వాసంతో భక్తులు కొండగట్టుకు వచ్చి మొక్కులు చెల్లించుకుని తోచినంతా హుండీలో వేయడంతో పాటు వచ్చే కోట్ల రూపాయల సొమ్ముతో పాటుగా ప్రతి ఏటా ఆలయంలో జరిగే చిన్న, పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కోట్ల రూపాయల ఆదాయంతో పాటు ఆలయ పరిధిలో వివిధ రకాల దుకాణాల నిర్వహణకు టెండర్ ద్వారా వచ్చే ఆదాయం ఘనంగా ఉంటుంది. అయితే అంజన్నకు ఆదాయం ఎంతో ఘనంగా ఉన్నవాటి సొమ్ము ఖాతాలోకి జమ లెక్కలు నిర్వహణ పై బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ లెక్కలను మభ్య పెట్టడం వల్ల ప్రతిసారి ఆడిట్ లో అభ్యంతరాలు రావడం, లెక్కల తేడాపై సదరు ఉద్యోగులకు మెమోలు జారీ చేసి చేతులు దులుపుకోవడం మాములు అయిందని భక్తులు ఆరోపిస్తున్నారు. చాలా కాలంగా అంజన్న ఆలయంలో ఆదాయంకు సంబంధించిన లెక్కల్లో గోల్‌మాల్ జరుగుతుందని, అక్రమార్కులను ఆ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి.

**రికార్డుల ఆలస్యంతో బట్టబయలైన అవినీతి.. ఆలయ ఈవో టంకశాల వెంకటేష్**

కాగా ఆలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న ఉద్యోగి ఆలయ దుకాణాల టెండర్ ప్రక్రియ నిర్వహణ బాధ్యతలను కూడా నిర్వహిస్తుండగా సదరు విభాగానికి సంబంధించిన పలు రికార్డుల నిర్వహణతో పాటు వెను వెంట చేపట్టాల్సిన ఫైళ్ళు, టెండర్ సంబంధించిన ఆదాయాలు, జమ వివరాలు, తదుపరి ఫైళ్ళ పరిశీలన పై తీవ్రంగా జాప్యం చేయడంపై ఎన్నోసార్లు మందలించినప్పటికి సదురు ఉద్యోగి తీరు మారలేదని, దీని వల్ల గత జనవరి 2న టెండర్ నిర్వహణ బాధ్యతల నుండి అతన్ని తప్పించినట్లు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్ తెలిపారు. దీన్ని మనసులో పెట్టుకుని అప్పటి వరకు ఉన్న రికార్డులను మరో ఉద్యోగికి అందజేయకుండా జాప్యం చేయడంతో అనుమానాలు కలిగినట్లు ఈవో తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం వివిధ రికార్డులను తెప్పించుకుని పరిశీలించగా అందులో దుకాణాల టెండర్‌దారులు చెల్లించిన సొమ్ముకు, వ్యాపారులకు రసీదులు ఇచ్చినప్పటికి అట్టి సొమ్ము ఆలయ ఖాతాకు జమ చేయలేదన్నది తేలినట్లు, అట్టి సొమ్ము 37,90 లక్షల తేడా రావడం గమనించినట్లు ఆయన తెలిపారు. సదరు ఉద్యోగి నిర్వాకం బయటపడడంతో వెంటనే అట్టి సొమ్ముకు జమ చేయకపోవడం పై సమాధానం ఇవ్వాలని, అంతేకాకుండా అట్టి సొమ్ము ను రెండు రోజుల్లో తిరిగి చెల్లించాలని నోటిస్ అందజేసినట్లు కూడా ఈవో తెలిపారు. కాగా ఈ విషయాన్ని దేవదాయశాఖ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు కూడా తెలిపారు. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# రెండు గ్యారెంటీల అమలుకు కసరత్తు

మొదటి పేజీ తురువాయి..





ఈ రెండు పథకాలు సైతం తెల్ల రేషన్ కార్డు కల్గి ఉన్న అర్హులైన పేదలకు మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వం ఆధేశాలు జారీ చేసింది. 500రూపాయలకే గ్యాస్ సిలండర్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఈ పథకానికి ప్రభుత్వం నగదు బదిలీ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పద్దతి ప్రకారం సిలండర్ కొనుగోలు చేసేటప్పుడు మొత్తం సిలండర్ ధర 955 రూపాయలు చెల్లించవల్సి ఉంటుంది. ఆ తదుపరి 500 రూపాయలు పోను మిగతా మొత్తాన్ని సబ్సిడి రూపంలో కొనుగోలు చేసిన లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. తెల్లరేషన్ కార్డు ఉన్నవారు, ప్రజాపాలన ధరఖాస్తు చేసుకున్న వారికే ఈ రెండు పథకాలు వర్తిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేయబోతున్న ఈ రెండు ఉచిత పథకాలకు ఈ నెల 27 తేదిన రంగారెడ్డి జిల్లా చేవేళ్ల నుండి కాంగ్రెస్ ఆగ్రనేత ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన ఈ రెండు పథకాలను మార్చి మొదటి వారం నుండి అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సిలండర్‌ల గురించి గ్యాస్ ఏజెన్సీ సంస్థలతో చర్చలు జరుపుతున్నారు. ఉచిత విద్యుత్‌పై గ్రామీణ ప్రాంతాలలో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం అమలు చేసే ప్రకటన గూర్చి కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ఈ రెండు పథకాలు అమలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏవిధంగానైతే ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చిందో.. ఈ రెండు పథకాలు అమలు జరిగితే.. తెలంగాణ పేద ప్రజల గుండెల్లో ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# సమ్మక్క సారలమ్మ కొలనూర్ లో వెలిసి 50 సంవత్సరాలు పూర్తి

## - స్వీట్లు పంపిణీ

ఒదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లా ఒదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ వెలిసి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కొలనూర్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. అతిపెద్ద జాతర మేడారం తర్వాత ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ జాతరగా 1974 లో అప్పటి సర్పంచ్ దండంనేని వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గుర్తింపు పొంది యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ... తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు నాయకత్వంలో భక్తులకు రోడ్ల సౌకర్యం, నీళ్ళు, విద్యుత్ లైట్లు, అన్ని వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. జాతర విజయవంతంగా ముగియటానికి సహకరించిన పత్రిక విలేకరులకు, పోలీస్ సిబ్బందికి మండలం అధికారులకు, గ్రామ పంచాయతీగా సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మిక సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య, గట్టు యాదవ్, గాజుల శివ శంకర్, అట్టేపల్లి మధు, గడ్డం గణేష్, కల్లెపల్లి శంకర్, తోట్ల శ్రీకాంత్, గుండేటి శ్రీకాంత్, తోట్ల ఉదయ్, గడ్డం రాజ్ కుమార్, దేవిడి ఎల్లారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిషేధిత డ్రగ్స్ పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎస్ఐ



ఒదెల, ప్రభాత వార్త:

ఒదెల మండలం కనగర్తి గ్రామంలో శనివారం శ్రీవాణి డిగ్రీ అండ్ పిజీ కళాశాల సుల్తానాబాద్ వారి (ఎన్ఎస్ఎస్) జాతీయ సేవా పథకం ఐదో రోజుల్లో భాగంగా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించడంతో పాటు పిల్లలతో మధ్యాహ్నం వేళ మధ్యపానం, గంజాయి, డ్రగ్స్, నిషేదిత డ్రగ్స్ పై నిర్వహించే అవగాహన ర్యాలీని పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా శ్రీరామచంద్ర మిషన్ అల్లంకి రాజేందర్ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్ నెస్ ధ్యాన కేంద్రాన్ని నిర్వహించారు. అంతేగాక అంబేద్కర్ కూడలిలో విద్యార్థులతో డ్రగ్స్ నిషేదం పైన అవగాహన ర్యాలీతో పాటుగా మానవహారం చేపట్టారు. దీనిలో పాఠశాల విద్యార్థులు, వాలంటరీలు శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ ఎర్ర రమేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రావణ్, ఇంచార్జ్ అంబాల కుమార్, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విద్యార్థినీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మహిళా సాధికారత ఆధ్వర్యంలో శనివారం రాఘవాపూర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజీలో బేటి బచావో బేటి పడావోపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కో ఆర్డినేటర్‌దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం మహిళలకు, అలాగే బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, సఖి, అంగన్‌వాడీ సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలిపారు. విద్యార్థినీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఆఫ్రా జబీన్, మహిళా సభ్యులు, తదితరులున్నారు.

## నిరాశ్రయులకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల రూ.5వేల ఆర్థిక సహాయం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో దారవేని రవి నివసిస్తున్న ఇల్లు గత బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. మానవతా దృక్పథంతో స్పందించిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఆర్థికంగా చేయూత నివ్వాలనే ఆలోచనతో పాఠశాల విద్యార్థులకు తెలపగా, విద్యార్థులు స్పందించి, సేకరించిన 5వేల రూపాయలను నిరుపేద దంపతులు రవి రాజేశ్వరీలకు అందజేశారు. ఇల్లు పూర్తిగా దగ్ధమై నిలువ నీడ లేకుండా పోయిన దారవేని రవి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఒక ఆలోచనతో విద్యార్థులు 5వేలు సేకరించడం జరిగిందని, వారి సేవా గుణాన్ని తెలుపుతుందని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, రజీయుద్దీన్, పిఇటి స్రవంతి పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో వ్యాపార స్టాల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని భగవంత రావు నగర్‌లో నూతన హంగులతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌లో వ్యాపార స్టాల్స్ కేటాయించడం కోసం అర్హత కలిగిన వ్యాపారులు ఈ నెల 26 నుంచి మార్చి 4 వరకు దరఖాస్తు చేసుకోవాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాల్స్ దరఖాస్తుల కోసం వ్యాపారులకు వీధి వ్యాపార లైసెన్స్ ఐడి కార్డు కలిగి ఉండాలని, అంతేగాకుండా కూరగాయలు, పూలు, పండ్ల విక్రయం చేసుకోవడానికి మాత్రమే స్టాల్స్ కేటాయించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న సొమారపు లావణ్య అరుణ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గోదావరి నది తీరాన జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లను సొమారపు లావణ్య అరుణ్ కుమార్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వనదేవతలను వారు వేడుకున్నారు.

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లా కేంద్రంలోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ కొండి సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో నాయకులు సంకె రాం మూర్తి, బొడ్డుపల్లి సంపత్, జిల్లా కార్యదర్శి విజయ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి అనిల్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ కార్యదర్శి దిలీప్, అభిలాష్, దర్గుల సతీష్, శ్రీనివాస్, రాజేందర్, రమణ, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## పత్తిమిల్లులో కార్మికుడు మృతి

కోనరావుపేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో పత్తిమిల్లులో వలస కార్మికుడు మృతిచెందినట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సుమిత్ చౌదరి(20) అనే వలస కార్మికుడు ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. బీహారు రాష్ట్రం జమాలబాద్ అనే గ్రామానికి చెందిన సుమిత్ చౌదరి తన సోదరుడు ఆజయ్‌కుమార్‌తో కలిసి మిల్లు పని చేసేందుకు కొద్ది రోజుల క్రితం వచ్చారని, శనివారం తెల్లవారు జామున గదిలో కాకుండా ఆరుబయట సుమిత్ నిద్రపోతున్నాడు. ఆ సమయంలో ట్రాక్టర్ క్రేన్ టీఎస్23 టీ1014 ను వెల్డింగ్ చేసేందుకు చందన్‌కుమార్ జాగ్రత్తగా, అతివేగంగా తీసుకవెళ్లడంతో సమిత్ పై వెళ్లడంతో తీవ్రగాయాలపాలైన సుమిత్‌ను సిరిసిల్ల ఏరియా తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు సోదరుడు ఆజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తుండగా, సంఘటన స్థలాన్ని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఎస్సై అంజనేయులు పరిశీలించారు.

## సింగల్ విండో చైర్మన్‌గా అల్లాడి యాదగిరి రావు

### - వైస్ చైర్మన్‌గా ఏలువాక కొంరయ్య
### - 10 మంది డైరెక్టర్ల మద్ధతుతో ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సింగల్ విండో చైర్మన్‌గా అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్‌గా ఏలువాక కొంరయ్యలను 10 మంది డైరెక్టర్లు మద్ధతు తెలిపి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత చైర్మన్, వైస్ చైర్మన్‌లపై శుక్రవారం అవిశ్వాసం తీర్మాణం ఏర్పాటు చేయగా, అవిశ్వాసం నెగ్గడంతో నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక శనివారం చేపట్టారు. కాగా చైర్మన్‌గా అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్‌గా ఏలువాక కొంరయ్యలకు మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను 10 మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిసిఓ శ్రీమాల ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు నియామకపు పత్రాలను అందజేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు చైర్మన్, వైస్ చైర్మన్లను పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. నియామకానికి సహకరించి డైరెక్టర్లను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

## ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. శ్రీపాద ట్రస్ట్ ద్వారా శ్రీనుబాబు మంథని నియోజక వర్గంలోని పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, నాయకులు గాదం శ్రీనివాస్, బుచ్చం రావు, రామన్న, బక్కతట్ల కుమార్ తదితరులున్నారు.



# కోరుట్ల వార్త

# అలరించిన శ్రీఅరుణోదయ కళాశాల "రంగ్‌దే"

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల "రంగ్‌దే" వీడ్కోలు వేడుకలు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. నిజాయితీ నిబద్ధత కలిగిన వారికి ఎల్లప్పుడు విజయం వెన్నంటే ఉంటుందని, వాటితోనే మనిషి వ్యక్తిత్వ వికాస జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ పోతని నవీన్‌కుమార్ మాట్లాడుతూ లక్ష్యసాధన కోసం కృషి చేసే విద్యార్థులను శ్రీఅరుణోదయ కళాశాల ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా కళాశాల విద్యార్థులు చాలా మంది మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ కృష్ణపడి, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నాయకులు బండి మహదేవ్, సత్యనారాయణ, వెంకటేష్, కళాశాల డైరెక్టర్లు కొత్త రాజ్‌కుమార్, పోతని భవానినవీన్, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారికి అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి జాతర



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని గుమ్మాపూర్ గ్రామంలో వెంకటేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గడ్డం సత్యనారాయణగౌడ్‌గంగు, నవీన్‌గౌడ్‌ఆమని దంపతులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుసంత్ రవిదాస్ 647వ జయంతి వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



మోచి కులస్థుల ఆరాధ్య దైవం గురుసంత్ రవిదాస్ 647వ జయంతి వేడుకలను స్థానిక మోచీ సంఘ భవనంలో శనివారం నిర్వహించారు. ముందుగా గురు సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రాచర్ల నారాయణ మాట్లాడుతూ గురుసంత్ రవిదాస్ ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరు నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ్లెపు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు రాచర్ల రాయబోస్, కోశాధికారి కొండ్లెపు సాయికృష్ణ, సహాయ కార్యదర్శి ఓటారికారి రమేష్, సభ్యులు రాచర్ల శ్రీనివాస్, ఓటారికారి నవీన్, బైరి రవిదాస్, బైరి మనోజ్, ఓటారికారి నాగభూషణం, ఓటారికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని కల్లూర్‌రోడ్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మత్తుల నిమిత్తం టౌన్-5ఫీడర్‌పై గల భీమునిదుబ్బ, హాజీపుర, సాయిరాంపుర, సాయిబాబా ఆలయం, మాదాపూర్ కాలనీ, పోతని భూమయ్య గోదాం వెనుక, వెంకటసాయినగర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మెట్‌పల్లి మున్సిపల్ నూతన కమీషనర్‌కు సన్మానం



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మున్సిపల్ నూతన కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను మెట్‌పల్లి విశ్వబ్రహ్మణ, స్వర్ణకార వర్తక సంఘం ఆధ్వర్యంలో శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రహ్మణ సంఘ సెక్రటరి ఇల్లెందుల కృష్ణమాచారి, సంఘ అధ్యక్షుడు నాంపల్లి మారుతి, ఉపాధ్యక్షుడు బెజ్జారపు భూమేశ్వర్, కార్యదర్శి మహేంద్రచారి, నాయకులు కోటగిరి సంతోష్, స్వర్ణకార సంఘం వెండి బంగారు వర్తక సంఘం సీనియర్ నాయకులు తునికి భూమయ్య, నాంపల్లి విద్యాసాగర్, మహేష్, మండలోజి శ్రీరాములు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

### మర్కాజీ ఇంత జామీ కమిటి మిల్లత్ ఏ ఇస్లామియా కమిటి ఆధ్వర్యంలో...

మెట్‌పల్లి మున్సిపల్ నూతన కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను మర్కాజీ ఇంత జామీ కమిటి మిల్లత్ ఏ ఇస్లామియా కమిటి ఆధ్వర్యంలో అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈమేరకు నేడు షబీబరాత్‌ను పురస్కరించుకుని కబ్రస్థాన్‌లో అదనపు లైట్లు బిగించాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరిలు, ఉపాధ్యక్షులు ఫారుక్ అలీ, మిర్జా మహ్మద్ షకీల్, మహ్మద్ షాజిద్, రహిమోద్దిన్, సమియోద్దిన్, తదితరులున్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని చింతకుంట గ్రామంలోని శివాలయం ముందు నూతనంగా ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ నిర్మాణానికి ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 5లక్షలు విడుదల కాగా డ్రైనేజీ నిర్మాణానికి మాజీ సర్పంచ్ బైర హేమలతమల్లేష్‌లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం సమీపంలో పారిశుధ్యంగా ఉంచేందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులు మంజూరికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైర దేవ్‌యాదవ్, గాజ ప్రభాకర్, లోక నర్సారెడ్డి, కట్ట శంకర్, మహేష్, రాజగంగారాం, కుంట రెడ్డి, బోదాసురెడ్డి, క్రిష్ణ, కరుణాకర్, పంచాయితీ కార్యదర్శి మోహన్, మల్లేశం, రంజిత్, రఘుపతి, రాజలింగం, మల్లయ్య, గంగారెడ్డి, మోహన్, లక్ష్మీరాజం, కిషన్, మల్లయ్య, రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాల ఏర్పాటు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంతో పాటూ గ్రామీణ ప్రాంతాల్లో పదవ తరగతి మార్చి-2024పరీక్షలకు గానూ జిల్లా విద్యాధికారి తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, అడిషనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, వెహికల్ ఇంచార్జీలు, కస్టోడియన్లు నియామకం చేయడం జరిగిందని, సంబంధించిన వివరాలను కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం వెల్లడించారు. మార్చి 18న పరీక్షలు ప్రారంభమై మార్చి 30న ముగుస్తాయని, దీనికి సంబంధించిన టైంటేబుల్ పొందుపరుచామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పరీక్షలకు సమాయత్తం చేయాలని, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి అగ్రస్థానాల్లో నిలువాలన్నారు.

## కమీషనర్‌కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌గా తిరుపతి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాస భూమయ్య, అంబటి కర్ణాకర్, బద్ది రాకేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ ఎంపిడిఓ, ఎస్సైలకు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓను, మల్లాపూర్ ఎస్సైను కాంగ్రెస్ శ్రేణులు శాలువతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ క్యాతం మల్లారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, రామలక్ష్మణ్, తిప్పిరేని రాజేశం, ఈదులపురం శ్రీనివాస్, ఉమ్మడి వెంకటి, చంద్రగిరి రాజేందర్, కనక మోహన్‌రెడ్డి, ఇస్లావత్ రాజేందర్, తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

# ఫిజికల్ బయోలాజికల్ సైన్స్ రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్

## టెస్ట్‌లో రెండవ స్థానంలో జగిత్యాల విద్యార్థిని వైష్ణవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఈ విద్యా సంవత్సరంలో 28 ఫిబ్రవరి సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో ఉన్న శాస్త్రీయ జ్ఞానాన్ని,ప్రజ్ఞను పరీక్షించడానికి ఫిజికల్ సైన్స్ ఫోరం,బయోలాజికల్ ఫోరంలు సంయుక్తంగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు.టాలెంట్ టెస్ట్‌ల నిర్వహణలో మొదటగా ప్రభుత్వ పాఠశాలలో 8,9వ తరగతుల విద్యార్థులకు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో పరీక్ష పెట్టి ఎంపికైన వారికి 18 మండలాల్లో ఆయా మండల వారీగా ఫిబ్రవరీ 17న టాలెంట్ టెస్ట్ నిర్వహించి మండల స్థాయిలో ఎంపికైన ఇద్దరు చొప్పున 36 మందికి విద్యార్థులకుఫిబ్రవరీ 20న గ్రావిటీ ఉన్నత పాఠశాల,జగిత్యాలలో ఆన్‌లైన్ విధానంలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లి విద్యార్థిని బి.వైష్ణవి,జిప ఉపా వెళ్లల్ల విద్యార్థి టి.సత్యనారాయణ,టిఎస్ఎంఎస్ కండ్లపల్లి విద్యార్థిలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లాస్థాయిలో ఎంపికైన మొదటి బహుమతిగా 3 వేలు రెండవ బహుమతి 2 వేలు,మూడవ బహుమతిగా 1 వేయి చొప్పున ఏనుగు అంజిరెడ్డి ఫిజికల్ సైన్స్ టీచర్ వారి కుమారుడు శివమారుతిరెడ్డికు ఎంపికైన సందర్భంగా బహుకరించారు.ఈ టాలెంట్ టెస్ట్‌లలో భాగంగా 24 ఫిబ్రవరీ రాష్ట్రస్థాయి ఫిజికల్ బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ఆన్‌లైన్ పద్ధతిలో గ్రావిటీ ఉన్నత పాఠశాలలో ఈ ముగ్గురికి నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లి తొమ్మిదవ తరగతి విద్యార్థిని బొలిశెట్టి వైష్ణవి అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి పాఠశాలకు,జిల్లాకు పేరు తెచ్చింది. జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి ,బి.వైష్ణవికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి ఉన్నతస్థాయిలో నిలవాలని ఆశీస్సులు అందజేశారు.జిల్లా సైన్స్ అధికారి బాబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే విజ్ఞాన శాస్త్ర విషయాలను ప్రయోగాలు చేయడం ద్వారా నేర్చుకోవాలని తద్వారా



విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలు పెరిగి సమాజానికి నూతన ఆవిష్కరణ చేయడానికి ఉపయోగపడుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఎస్‌టి ఫోరం అధ్యక్షులు మచ్చ రాజశేఖర్,టిబిఎస్ఎఫ్ ఫోరం అధ్యక్షులు వీరబత్తిని రాజగోపాల్,గైడ్ టీచర్లు ఫిజికల్ బయో సైన్స్ ఫోరం బాధ్యులు శ్రీనివాస్,తిరుపతి,మచ్చ శంకర్,రామచంద్రం, హరీష్,రఘుపతి,రాజ్‌కుమార్,పెద్ది రాజు, ప్రశాంతి,చంద్రశేఖర్,జగదీశ్వర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయులకు,రాష్ట్ర బాధ్యులు అజయ్‌సింగ్, రాజశేఖం ్లకు జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎడ్ల బండి పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**బుగ్గారం,ప్రభాతవార్త :**

బుగ్గారం మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ జాతర మహోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రోజున ఎడ్ల బండి పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి నాలుగు 4 గ్రాముల బంగారం,రెండో బహుమతి 2 గ్రాముల బంగారం,మూడవ బహుమతిగా 8 తులాల వెండి గెలుపొందిన విజేతలకు ఆలయ కమిటీ తరపున బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మసర్థి నర్సయ్య,వైస్ చైర్మన్ పరుమాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కాసెట్టి రమేష్,జెడ్పీటిసి బాధినేని రాజేంధర్,వైస్ ఎంపిపి జోగినిపల్లి సురేంధర్,కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు వేముల శభాష్,మండల ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సగౌడ్,ధర్మపురి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజికుమార్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్,తాడేపు లింగన్న,పెద్దవేని శంకర్,సుంకం ప్రశాంత్,ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుపై పిఆర్‌టియుటిఎస్ హర్షం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జీవో ఎంఎస్ నెంబర 317 తేది 06.12.2021 ద్వారా కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల విభజన జరిగింది.జీవో నెం.317తో ఉపాద్యాయుల దంపతులకు,స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు అన్యాయం జరిగింది.ఈ లోపాలను సవరిస్తూ ఈ ప్రభుత్వం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నెం.292 తేది 24.02.2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు హర్షం వ్యక్తం చేశారు.మంత్రివర్గ ఉప సంఘం వీలైనంత తొందరలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.



## మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుపై ఎస్‌టియు హర్షం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జీవో ఎంఎస్ 317లో జరిగిన లోపాల సవరణకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుపై ఎస్‌టియు టిఎస్ హర్షం వ్యక్తం చేశారు.జీవో ఎంఎస్ నెంబర్ 317 తేది డిసెంబర్ 6, 2021 ద్వారా కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల విభజన జరగగా జీవో నెం.317తో ఉపాధ్యాయ దంపతులకు,కొంత మంది ఉపాధ్యాయులకు స్థానికత ప్రశ్నార్థకం అయ్యింది.గత కొంత కాలంగా ఎంతో మంది ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన,ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జీవో 317 లోపాల సవరణకు మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నెం.292 తేది 24.02.2024 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ) అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ హర్షం వ్యక్తం చేశారు.మంత్రివర్గ ఉపసంఘం సాధ్యమైనంత త్వరగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం



**భీమారం,ప్రభాతవార్త :**

మండలంలోని మన్నెగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం (మాల) ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం కనుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సాహమూర్తిని కనుల పండుగగా ఊరేగించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో తేలు రాజేంధర్,ఉమ్మడి అంజయ్య,డిఎస్ఎస్ యూత్,భీంసేన యూత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మక్కసారలమ్మ జాతర ఉత్సవాలు

### మొక్కు చెల్లించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త :**




ధర్మపురి శివారులో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు శనివారం ముగిసాయి.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వన దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకొని తన నిలువెత్తు బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా ముక్తేశ్వర స్వామి కళ్యాణం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండల లక్ష్మిపూర్ గ్రామంలో శనివారం రోజున ముక్తేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.పెద్దసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచారి ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మద్య శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు .ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి వందల సంఖ్యలో భక్తులు



తరలివచ్చి కళ్యాణం తిలకించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కళ్యాణం అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దావు కొండయ్య,ఉపాద్యాక్షులు బలిజపెల్లి గంగారెడ్డి,సభ్యులు త్రిప్పర్తి లక్ష్మిపతి, కొత్తపెల్లి కిషన్,మ్యాడవరపు నాగభూషణం, ఎనగందుల కుమార్,దావు తిరుపతి,మందపల్లి లక్ష్మణ్,మానాల మహేంధర్,ఆకుల కొమురెల్లి, గ్రామస్తులు ,భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మండలంలోని వెంపేట్, చౌలమద్ది, ఆరపేట్ గ్రామాలలో నేడు ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ సంబంధితాధికారి డి.నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని రైతులు, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
మండలంలోని డబ్బా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిటిసి దెశెట్టి శాంత శనివారం భూమిపూజ చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ నేతృత్వంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంఠం రమేష్, లింగంపల్లి గంగాధర్, టిఆర్ఎస్ నాయకులు దెశెట్టి జీవన్, గోపి రాజేందర్, తోకల దావీద్, కోటి అరుణ్, దుద్దుల మైపాల్, జాన శంకర్, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు రవిదాస్ 647వ జయంతి వేడుకలు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
పట్టణంలోని మోచి సంఘం ఆధ్వర్యంలో మోచి కుల దైవమైన సంతురవిదాస్ 647 జయంతిని పురస్కరించుకుని స్వామి సంత్ రవిదాస్ చిత్రపటాన్ని పట్టణ వీధుల గుండా శనివారం ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా మోచి సంఘ అధ్యక్షుడు చింతకింది భూమయ్య మాట్లాడుతూ స్వాఇ సంత్ రవిదాస్ ఆధ్యాత్మిక మార్గంలో నడిపించారాని భక్తి భావనలో తన కవిత్వంతో,తన పాటలతో మనదేశానికి, ప్రపంచానికి దిశ నిర్దేశాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కొండెపు దశరథం, బైరి రాజేశ్వర్, బైరి రాము, బొర్రొల్ల చందు, కొండ్లెపు శ్రీనివాస్, చింతకింది భూమయ్య, నారాయణ, సాయిలు, బైరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం నియమకం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాజు, కార్యదర్శిగా పుప్పాల శంకర్, మెట్‌పల్లి మండల ఉపా ధ్యక్షుడిగా మామిడాల శిరీష్(వెంపేట)లు శనివారం నియమకమయ్యారు. ఇట్టి నియమక పత్రాలను జాతీయ బిసి సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేష్‌ల ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు నియమక పత్రాలను అందజేశారు. కాగా నూతనంగా నియమకమైన వారిని పలువురు అభినం దించారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన వారు మాట్లాడుతూ తమ నియమించినందుకు జాతీయ అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల శంకర్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, గంగోని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోమాత పూజ



**జూలపల్లి,ప్రభాతవార్త :**
ఘనంగా గోమాత పూజ,ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గోమాతపూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోమాత సేవ ప్రముక్ మంద మల్లేశం మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజున గోమాత పూజలో పాల్గొంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గోమాత సేవ సమితి సభ్యులు ఆవుల శ్రీనివాస్,దిడ్డి శంకరయ్య,దిడ్డి శ్రీనివాస్, ఈర్ల స్వామి,తమ్మనవేణి ఐలయ్య, తమ్మనవేణి మధుకర్,ఈనాడు పాత్రికేయుడు ఆవుల మల్లేశం,ఆలయ పూజారి,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీ పాదరావు ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా జూపిటర్ హైస్కూల్లో పదోవతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్,పెన్నులు,పెన్సిల్స్,రబ్బర్లు,చాక్ మార్,స్కేల్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి.అతిక్ పాషా,ఎండి పాజిల్,ఎండి సాజిద్,ఎండి యూసుఫ్,గంగిపెల్లి మొండి, కైలాసం శ్రవణ్‌కుమార్,కోడూరి రుక్మాంబ తదితరులు పాల్గొన్నారు.

## జనం నుండి వనంలోకి వనదేవతలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఆసియాలోని అతిపెద్ద జన జాతరగా పేరు పొందిన సమ్మక్క సారలమ్మ జాతర శనివారం సమ్మక్క సారలమ్మలు జనము నుండి వనంలోకి పోవడంతో ముగిసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కోసం ప్రజలు తమ మొక్కుని చెల్లించుకోవడానికి ఎదురు చూస్తారు. కోయ పూజారులు మంత్రాల మధ్య సమ్మక్క సారాలమ్మలను వనానికి తీసుకుపోవడంతో జాతర ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

**కోనరావుపేట, ప్రభాతవార్త:**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామం లోని లక్ష్మి వెంకటేశ్వం స్వామిని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ దర్శించు కున్నారు. శనివారం గ్రామంలోని లక్ష్మివెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామి వారిని దర్శించుకోని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ జట్పీటీసీ సభ్యుడు చెన్నమనేని శ్రీకుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు,పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## సిసిరోడ్డు, డ్రైనేజిల నిర్మాణానికి జువ్వాడి భూమిపూజ



**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.నాలుగు లక్షలతో సిసి రోడ్డు, రూ.మూడు లక్షల నిధులతో డ్రైనేజి కాలువ నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం భూమి పూజ చేశారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్‌గౌడ్, నాయకులు గాజుల రాజరెడ్డి, బోయిని హన్మండ్లు, కొత్తూరి రాజరెడ్డి, సామ రాజరెడ్డి, చిన్నారెడ్డి, గడ్డం నరేష్, గడ్డం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఆర్డీఓను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



ఇటీవల మెట్‌పల్లి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాణవేని సత్యనారాయణ, మాడ శెట్టి ప్రభాకర్, పద్మశాలి సంఘ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓను శాలువతో ఘనంగా సన్మానించారు.

## వైభవంగా శ్రీలక్ష్మినృసింహస్వామి ఆలయం 29వ వార్షికోత్సవం వేడుకలు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
పట్టణంలోని బోయవాడలో శ్రీలక్ష్మినృసింహస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మినృసింహస్వామి ఆలయం 29వ వార్షికోత్సవంను పురస్కరి ంచుకుని ఈ రోజు నుండి మూడు రోజుల పాటు స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు పర్మి నర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఉదయం లక్ష్మినృసింహ స్వామికి ప్రత్యేక అభిషేకం అనంతరం సత్యనారాయణ వ్రతము ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు ఆర్మూర్ నరేందర్, తోపారం రాజేందర్, ప్రోహార్ హేమచందర్, పల్లికొండ రాజు, ఎల్‌పిసి పురుషోత్తం, నరేష్, రంజిత్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మల వనప్రవేశం

## -ముగిసిన మేడారం జాతర

## -పూర్తయిన హుండీల లెక్కింపు

నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆరాధ్యదైవమైన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం వనదేవతలు వన ప్రవేశం కావడంతో మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం, గోవిందాపూర్‌శివారు టేకులమేడారం జాతర ముగిసింది. జాతర పూజారులు, శివసత్తులు శనివారం మధ్యాహ్నం సమ్మక్క-సారక్క, పగిడిద్దరాజు, జంపన్న, నాగులమ్మ, గోవిందరాజులు, సౌడలమ్మ వనదేవతలను వనప్రవేశం చేయించారు. దీంతో మద్దిమేడారం, టేకుల మేడారంజాతర ముగిసింది. గత నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు తమ మొక్కులను సమర్పించడంతో పాటు పాడిపంట సమృద్ధిగా పెరిగి కుటుంబాలన్ని ఆయురారోగ్యాలతో ఉండేటట్లు



జీవించమని కోరుకున్నట్లు భక్తులు పేర్కొన్నారు. ఎత్తుబెల్లాలు, డప్పు చప్పుళ్ల కోలాటాలు, ఎదుర్కోళ్ల హంగామ, సాంప్రదాయ నృత్యాలతో జాతర అంబరాన్ని అంటేవిధంగా కొనసాగింది.

**ముగిసిన హుండీల లెక్కింపు....**

మద్దిమేడారం జాతరలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం శనివారం ముగిసింది. గత సంవత్సరం రూ.2,86,191, హుండీ ఆదాయంతో పాటు తైబజార్ హర్రాసు ద్వారా ఈ ఏడు జాతరకు హుండీ ఆదాయం 3,38,432 హుండీ ఆదాయంతో పాటు తైబజారు ఆదాయం వచ్చినట్లు గత జాతర కంటే ఈ జాతరకు సుమారు 54వేల రూపాయలు ఎక్కువ వచ్చినట్లు సంబంధిత దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎస్ఐ నైనాల నగేష్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, దేవాదాయ శాఖ ఇంచార్జి అధికారి బిక్షమచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు మద్దిమేడారం జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క, నాగరాజు, హరికృష్ణ, సువర్ణతో పాటు జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి, కమిటీ సభ్యులు, టేకుల మేడారం జాతర చైర్మన్ ఆగబోయిన సదానందం, పూజారులు కుంజ స్వామి, వాసం తిరుపతమ్మ, నాగరాజు, పుష్ప, సారమ్మ, నర్సయ్యతో పాటు పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎంఆర్ఎస్‌లో కత్ముల్ ఖురాన్ కార్యక్రమం



నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

టిఎంఆర్ఎస్ అండ్ జెసి నర్సంపేట బాలికల పాఠశాలలో 26 మంది విద్యార్థులు ఖురాన్ చదవడం పూర్తయిన సందర్భంగా కుత్మల్ ఖురాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల, అరబిక్‌టీచర్ రేష్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ శ్రీపాల మాట్లాడుతూ ఖురాన్ చదివిన ఖురాన్లోని ప్రతి విషయాన్ని నియమ నిబంధనలను నిజ జీవితంలో పాటించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆశీర్వదించారు.

## మద్దిమేడారం అంతా శుభ్రం

నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారంలో గత ఐదు రోజులుగా జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారంతో ముగియడంతో పంచాయతీ సిబ్బంది కార్యక్రమాలు చేపట్టారు. సమ్మక్క-సారక్క పగిడిద్దరాజు, గోవిందారాజు స్వామి జంపన్న నాగులమ్మ సౌడాలమ్మ వనం మైసమ్మ వన ప్రవేశం చేయించినట్లు జాతర పూజారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జాతర పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్‌తో పాటు చెత్తను పంచాయతీ సిబ్బంది తొలగిచారు. కొన్ని చోట్ల బురదమయంగా ఉండడంతో అక్కడ రోగ నివారణ చర్యల్లో భాగంగా బ్లీచింగ్ ఫౌడర్ చల్లి ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. పలు చోట్ల కొంత మంది భక్తులు ఇంకా అమ్మవారి దర్శనం కోసం డేరాలు వేసుకొని ఇక్కడే వంటావార్పు చేపట్టారు. మొత్తంగా శనివారం వనదేవతల వన ప్రవేశంతో జాతర ముగిసింది. పంచాయతీ రెవిన్యూ వైద్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వ్యాపారి ఇంట్లో చోరి 87వేల రూపాయల విలువ గల ఆబరణాల అపహరణ

### -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఓ వ్యాపారి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడి 87వేల రూపాయల విలువగల వెండి, బంగారు వస్తువులను అపహరించిన సంఘటన మండలంలోని శనిగరం గ్రామశివారులో చోటుచేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం శనిగరం గ్రామానికి చెందిన కూస కర్ణాకర్ అనే వ్యాపారి నల్లబెల్లి మండల కేంద్రంలో కిరాణం షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం మద్దిమేడారం జాతరకు కుటుంబసమేతంగా వెళ్లి అమ్మవార్లను దర్శించుకొని ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటితాలం పగులకొట్టి బీరువా తలుపులు తీసిన గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 87వేల విలువ గల వెండి బంగారు వస్తువులను అపహరించారు. ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్ పేర్కొన్నారు.

## మూడు లైన్లకు అనుగుణంగా ప్లాట్ఫామ్ నిర్మించాలి

నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



నెక్కొండ ప్రాంత రైల్వే ప్రయాణికులు అందరి తరుపున నెక్కొండ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రైల్వే అధికారులకు ముఖ్యమైన మూడు డిమాండ్లపై ఇవాళ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. నెక్కొండ రైల్వే స్టేషన్లో కొత్తఆ వేసిన మూడు లైను మీద కూడా అనేక రైళ్లు ఆగుతున్నందున మూడు లైన్లకు అనుగుణంగా ప్లాట్ఫామ్ నిర్మించాలని, రెండో ప్లాట్ఫారం వరకు ఉన్న బ్రిడ్జిను మూడో ప్లాట్ఫారం వరకు విస్తరించాలని, మూడవ ప్లాట్ఫారం పైన బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్ మాస్టర్ సుశీల్‌కుమార్ పాండేకు విజ్ఞాపన పత్రం అందించాలని వినతిపత్రిన్న కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కి కూడా పంపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ నాయకులు గటిక విజయ్‌కుమార్, అంబాల రాంగోపాల్, గోరంట్ల వెంకటనారాయణ, డాక్టర్ కుమారస్వామి, పులి ప్రసాద్, నేతుల సారంగపాణి, గన్ను కృష్ణ, రాపోలు యాకయ్య, కొల్లు కృష్ణారెడ్డి, పుట్టపాక యాదగిరి, ఈదునూరి వెంకటేశ్వర్లు, వెంకటాద్రి, ఐలయ్య, ధనుంజయ, జమజ్యోతి, రాజేంద్రప్రసాద్, గుంటుపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న మాజీ ఎంపిపి

నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మేడారం సమ్మక్క-సారలమ్మలను ఖానాపురం మాజీ ఎంపిపి, కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు శనివారం దర్శించు కున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని తల్లుల దీవెనలు ప్రజా ప్రభుత్వం ఉండాలని, ప్రజలందరు సు:ఖసం తోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్, ఖానాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాని, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, అయోధ్యనగర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శంకర్‌పై దాడి దుర్మార్గమైన చర్య



నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

హైదరాబాద్ ఎల్బీనగర్‌లో తెలంగాణ దినపత్రిక సీఈవో అండ్ ఎడిటర్ శంకర్‌గౌడ్‌పై దుండగులు దాడి చేసి కొట్టడం దుర్మార్గమైన చర్య అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాలు చెప్పే జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. తన కాలం ద్వారా అవినీతిని ప్రజలకు, ప్రభుత్వంనకు తెలియచేస్తున్నాడనే కక్షతో కొందరు రౌడీలు దాడి చేసి కట్టడం దారుణమన్నారు. నిక్షపక్షపాతంగా వార్తలు రాసే వారిపై దాడులు చేయడం వంటి చర్యలు పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించడమేనని ఆయన పేర్కొన్నారు. నియంత పోకడలు, ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనవన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల విషయంలో పాలకుల పోకడలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేస్తామని, పత్రికా స్వేచ్ఛను కాపాడుతామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల తప్పులను వార్తలతో ఎత్తిచూపితేనే పాలకులు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే 10 సంవత్సరాల జైలు శిక్ష అని ప్రకటించిన తర్వాత కూడా దాడులు జరగటం దారుణమన్నారు. ఏది ఏమైనప్పటికి పత్రికా, మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. జర్నలిస్ట్ శంకర్‌గౌడ్‌పై దాడులకు పాల్పడిన వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని రమేష్గౌడ్ డిమాండ్ చేశారు. కొందరు దుండగుల దాడికి గురైన శంకర్‌గౌడ్‌కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని రమేష్‌గౌడ్ తెలిపారు.

## డిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున 50 కేజీల బియ్యం వితరణ

నర్సంపేట ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



దాసరి పల్లె గ్రామంలో ఇటీవల గుండెపోటుతో గొల్లెన రజిత మరణించిన విషయం తెలిసిందే ఇట్టి విషయం డిఆర్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి రాజిరెడ్డికి విషయం తెలపగా సదరు కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణి చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండెల శ్రీనివాస్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు తప్పని సరి వేయించుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తెలిపారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో బూత్‌లలో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని, తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0-5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్, పెద్దపల్లిమున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేష్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ వేణు మాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపాబాయ్, టిఎస్ ఆర్టీసీ అధికారులు కెఆర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## గద్దెలు దిగి.. వనంలోకి జనదేవతలు

- ముల్లెముటలు సర్దుకుని ఇళ్లకు భక్తుల తిరుగుప్రయాణం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** తెలంగాణ పల్లెల్లో గత వారం రోజులుగా ఆబాలగోపాలాన్ని సృష్టించిన మేడారం శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ జాతరతో పాటు తెలంగాణ పల్లెల్లో మిని మేడారం జాతరలు వారం రోజుల పండుగ శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసిపోయింది. బుధవారం నుండి శనివారం సాయంత్రం వరకు నాలుగు రోజుల పాటు గద్దెలపై కొలువుదీరి కొట్లాది మంది భక్తులకు అభయఅరణ్యం నుండి తరలివచ్చి.. భక్తుల పూజలను నిలువెత్తు బంగారాలను, ముడుపులను కానుకలుగా స్వీకరించిన వనదేవతలు.. భక్తజనాన్ని కడుపునిండ దీవించి ఆశీర్వదించారు. ఆనావాయితీ ప్రకారంగా శనివారం అమ్మవార్లు మేళాతాళాల మధ్య డప్పు వాయిద్యాల గిరిజన, కొయ పూజరుల సాంప్రదాయాలతో అక్కడ మేడారంలోను, ఇక్కడ తెలంగాణ జిల్లాలోని వందలాది మండలాలలో సమ్మక్క సారలమ్మ జాతరలు ముగియడంతో శనివారం సాయంత్రం శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మలు గద్దెలు దిగి.. వనంలోకి నదేవతలు వెళ్లిపోగా, కొండంత సంబరంతో అమ్మవార్లను మొక్కుకున్న కొట్లాది మంది భక్తులు తిరిగి ముల్లె మూటలు సర్దుకుని, గ్రామాలకు పయనమయ్యారు. ఎక్కడ చూసిన శనివారం సాయం త్రం ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, గిరిజన గూడాలలో ఎద్దుల బండ్లు రద్దీగా దర్శనమిచ్చాయి. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల పరిధిలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర ఒగినంటిన సంబరాలతో అత్యంత భక్తిశ్రద్దలతో జరుగగా, జాతర శనివారంతో ముగిసింది. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో హుజురాబాద్, రంగనాయకుల గుట్ట, జూపాక, జమ్మికుంట కేశవపూరం, వావిలాల, తనుగుల, ఇల్లందకుంట మండలంలో మల్యాల, శంకరపట్నం మండలంలో శంకరపట్నం, వీణవంక మండలంలో వీణవంక, చల్లూర్, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, గంగారం, కమలాపూర్ మండలంలో కమలాపూర్, కన్నూర్, గూనిపర్తి గ్రామాలలో అంబరాన్నంటే సంబరాలతో నాలుగు రోజుల పాటు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## ఘనంగా శ్రీభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి జాతర



**కథలాపూర్, ప్రభాతవార్త :** మండలంలోని తాం డ్రియాల గ్రామంలో శ్రీభూదేవీ సమేత వెంకటేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భూదేవీ సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం చేపట్టగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలతో పాటూ మండలంలోని క లిగోట, పోతారం గ్రామాల్లో శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్స వంలో కరీంనగర్ మాజీ ఎ ంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్, వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, నాయకులు వర్దినేని నాగేశ్వర్‌రావు, గుండారపు సౌజన్యగంగాధర్, దాసరి గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సరోజసీతారం, ధర్మపురి జలేందర్, కొలకాని శేఖర్, గంగదేవేంద్రగంగారెడ్డి, గంగరాజం, ఆంజనేయులు, దేవేందర్, విద్యాసాగర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మహేందర్, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, రవీందర్, తిరుపతి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు

- పోలీస్ శాఖ వారి ప్రత్యేక శ్రద్దతో రోడ్డు మరామ్మత్తు పనులు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రాణాల్ని బలి తీసుకుంటున్న ఈ రోడ్డును బాగు చేయరా ? అనే శీర్షికన వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు, ధరణీ కన్స్ట్రక్షన్స్ వారి సహాయంతో పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధతో చిన్న ముల్కనూర్ నుండి కొత్తపల్లి వరకు గల రోడ్డుపై పడిన అత్యంత ప్రమాదకర గుంతలను శనివారం రోజున థార్‌వేసి మరామ్మత్తు చేసి రోడ్డును బాగుపరిచారు. ప్రతి రోజు ఈ గుంతలపై పడి ఎవరో ఒకరు ప్రమాదాలకు గురి అవుతున్నారని, మొన్నటికి మొన్న ఓ యువకుడు కూడా మరణించిన విషయం తెలిసిందే. అయితే చిగురుమామిడి నుండి కొత్తపల్లి వరకు గల ఈ రోడ్డుపై ప్రమాదకర గుంతల వలన నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తలచిన పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆర్అండ్‌బీ, ధరణీ కన్స్ట్రక్షన్ వారి సహాయంతో రోడ్డు మరామ్మత్తు చేయించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ప్రతి సంవత్సరం రోడ్డుపై పడిన గుంతలను సకాలంలో పూడ్చాల్సిన ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన వాహనదారుల ప్రాణాల్ని కోల్పోతున్నారు. గుంతలతో బాటు రోడ్డు వెడల్పు, ఇరువైపుల పెరిగిన చెట్లను సైతం తొలగించాల్సిన సదరు అధికారులు సకాలంలో తొలగించకపోవడం వలనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. మొత్తానికి చిగురుమామిడి నుండి కొత్తపల్లి వరకు గల ఎన్నో ప్రమాదకర గుంతలను థార్‌తో పూడ్చివేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత ఎన్నో రోజుల నుండి ఈ రోడ్డుపై వెళ్ళాలంటే నిత్యం నరకం చూడాల్సి వచ్చేదని, రాత్రి సమయంలో అయితే ప్రాణాల్ని అరి చేతిలో పెట్టుకొని గమ్యస్థానాలకు చేరుకునే వాళ్ళమని వాహనదారులు అంటున్నారు. రోడ్డు మరామ్మత్తు చేయించిన పోలీస్ శాఖ వారికి, అర్అండ్‌బీ, ధరణీ కన్స్ట్రక్షన్ వారికి చిగురుమామిడి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. తాత్కాలికంగా వేసిన ప్యాచ్ వర్క్‌ను కాస్త ఆర్అండ్‌బీ అధికారులు నాణ్యతతో కూడి శాశ్వతంగా ఉండే విధమైన రోడ్డును త్వరలోనే వేయాలని కోరుతున్నారు.

## గండి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం లింగంపేట-రుద్రంగి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమం శనివారం జరిగింది. అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతా చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షలతో పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు తర్రె ప్రభలత మనోహర్, చెలకల తిరుపతి, సామా మోహన్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, మాడిశెట్టి అభిలాష్, దువ్వక గంగాధర్, తర్రె లింగం, సూర యాదయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విండో చైర్మన్ పై తోక ముడిచిన అవిశ్వాసం

- బల నిరూపణకు హజరుకానీ డైరెక్టర్లు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి పై ఏడుగురు డైరెక్టర్లు అవిశ్వాసం కు తెరలేపగా శనివారం రోజు జిల్లా సహకార అధికారి సత్యనారాయణ చైర్మన్ పై అవిశ్వాస బలపరీక్ష నిరూపణకు ఉదయం 11 గంటలకి హాజరుకావాల్సిందిగా సభ్యులకు నోటీస్ పంపినప్పటికి బలపరీక్షకు సదరు డైరెక్టర్లు డుమ్మా కొట్టారు. అనంతరం జిల్లా సహకార అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ... చైర్మన్ పై అవిశ్వాసం నోటీస్ ఇచ్చిన సభ్యులు అవిశ్వాస నిరూపణకు హాజరుకానందున అవిశ్వాసం వీగినట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా విండో అవిశ్వాసం నోటీస్ ఇచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిలో ఒక బల సంఖ్య తగ్గడం వల్లనే నిరూపణకు రాలేకపోయారని తెలిసింది. అవిశ్వాసం వీగడం వల్ల చైర్మన్ రామలింగారెడ్డి చైర్మన్ గిరికి లైన్ క్లియర్ అయింది.

## షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ సభా సంఘాన్ని సన్మానించిన జువ్వాడి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు చైర్మెన్‌గా, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సభ్యులుగా సభా సంఘం శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని సందర్శించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సభా సంఘాన్ని రైతు కండువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గది పది మాసాలుగా తాము ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలను కలుపుకొని ప్రతినెల 22న ఫ్యాక్టరీ పునరుద్దరణకై పాదయాత్ర నిర్వహించి నిరసన తెలియజేస్తున్నామని అప్పటి నుండి తాము ఫ్యాక్టరీ మూసి వేసిన దానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరన తెలుపుతున్నట్లు సభాసంఘానికి తెలిపారు. ఫ్యాక్టరీ పునరుద్దరణ కోసం ప్రభుత్వం సభా సంఘాని ్న నియమించడం ఈరోజు భోదన్ ఫ్యాక్టరీని సందర్శించడం వచ్చే నెలలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనుండడం పట్ల గత ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తుందని నమ్మకం తమకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, షేక్ మహ్మద్, డబ్బా రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అల్ఫోర్స్ 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ వారి ఆధ్వర్యంలో అతిసర్గ్ పేరుతో నిర్వహింపడిన 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాల పట్ల పట్టు సాధించాలని తద్వారా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా ఉపాది అవకాశాలను చాలా సులభంగా సద్వినియోగం చేసుకోగలుగుతారని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఆనవాయితీగా వస్తున్నటువంటి వీడ్కోలు వేడుకలు విద్యాసంస్థలో సాంప్రదాయంగా కొనసాగుతున్నదని, అదే సాంప్రదాయాన్ని నేడు అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్‌లో నిర్వహించడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా బోధనను అందించినందుకు, జాతీయ, అంతర్జాతీయ పరీక్షల గురించి తెలియజేసినందుకు 10వ తరగతి విద్యార్థులు విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అహర్నిశలు కృషి చేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. తోటి స్నేహితులతో వారి భావాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్త స్థాయి నుంచి ప్రధానిగా ఎదిగిన మోడీకి ప్రజలకు ఏం చేయాలో తెలుసు

- పని చేసే నాయకుడు కావాలా... దేశాన్ని దివాలా తీసే నాయకుడు కావాలా
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి
- గోదావరిఖనిలో విజయ సంకల్ప యాత్ర





**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఒక నాయకుడు గెలిచాక గెలిచిన తీరు కార్యకర్తల కష్టం మర్చిపోతే ఆ నాయకుడు ఇంకోసారి గెలవడని, మోడీ కింది స్థాయి నుంచి వచ్చి నాయకుడని, కార్యకర్త స్థాయి నుంచి ప్రధానిగా ఎదిగిన నరేంద్ర మోడీకి సామన్య ప్రజలకు ఏం చేయాలో తెలుసునని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి అన్నారు. రాష్టంలో బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలనే ఉద్దేశ్యంతో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శనివారం గోదావరిఖనికి చేరుకుంది. ఈసందర్భంగా రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలోయాత్రకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థాని కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి కామారెడ్డి ఎమ్మెల్యే కెవి రమణా రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అక్కడి నుంచి వేలాది మంది బిజెపి శ్రేణులతో కలిసి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కాళేశ్వరం పేరు చెప్పి లక్షన్నర కోట్లు మింగితే... కాంగ్రెస్ గెలిచిన మూడు నెలల నుంచి వాడు దొంగ వాడు దొంగ అనుకుంటూ డబ్బులు సంపాదించుకుందామనే ఆలోచనలో తప్ప ప్రజలకు చేస్తున్నది ఏం లేదని అన్నారు. అన్ని ఫ్రీ అని చెప్పి 3 నెలలు అయిన ఒక బస్సు ఫ్రీ తప్ప ఏది ఇవ్వలేదని, ఇప్పుడేమో 17 ఎంపీ సీట్లు గెలిస్తే కానీ ఇవ్వలేమని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓటుతో కర్రు కాల్చి వాత పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసేలా లేదని అన్నారు. ప్రధాని మోడీ మాట ఇస్తే ఆ మాట కోసం ఎంతకైనా పని చేస్తారని అన్నారు. దేశం కోసం పని చేసే నాయకుడు కావాలా... దేశాన్ని దివాలా తీసే నాయకుడు కావాలా నిర్ణయించుకోవాలని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో మోడీకి పెద్ద ఎత్తున అండగా నిలబడుదామని, దేశాన్ని మరింత అభివృద్ధి వైపు పయనించేలా చేద్దామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ప్రభారీ కొప్పు భాష, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రావులరాంనాథ్, మాజీ ఎమ్మెల్యే బొడెగ శోభ, ఎస్.కుమార్, సీనియర్ నాయకులు బల్మూరి వనిత, మెరుగు హనుమంతు గౌడ్, వడ్డెపల్లి రాంచందర్, రావుల రాజేందర్, క్యాతం వెంకట రమణ, అయోధ్య రవి, తోట కుమారస్వామి, పైతరి రాజు, కోమల మహేష్, మిట్టపల్లి రాజేందర్, మాతంగి రేణుక, వెంకటేశ్వర గౌడ్ తదితరులున్నారు.

## బ్రిడ్జి నిర్మాణపు పనుల జాప్యంపై మంత్రికి వినతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగుపై నిర్మించతలపెట్టిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణపు పనుల జాప్యంపై రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ శనివారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వివరించారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని సమస్యలపై మంత్రికి వివరించారు. వాగుపై ఇప్పటివరకు ఉన్న బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జి నిర్మించే క్రమంలో బ్రిడ్జి పనులు త్వరిగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరో నాల్గు నెలల్లో వర్షాకాలం ఆరంభమయి వర్షాలు కురిసి మానేరు వాగు ప్రవహించిన పక్షంలో ఈ ప్రాంతం గుండా రాకపోకలు నిలిచిపోయే అవకాశముందని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని కోరారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నర్మాల ఎగువ మానేరుకు ప్రాజెక్టుకు నీరందే 9వ ప్యాకేజీ పనులు పూర్తయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## సమ్మక్క - సారలమ్మ వన ప్రవేశం

**పాలకుర్తి, ప్రభాత వార్త:** పాలకుర్తి మండలం ఈసాలతక్కలపల్లి గ్రామ సమ్మక్క సారలమ్మ జాతర శనివారం ముగిసింది. పూజారుల ప్రత్యేక పూజలు అనంతరం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లతో పాటు పగిడిద్దరాజు గోవిందరాజు వన ప్రవేశం చేశారు. గత నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన సమ్మక్క సారలమ్మ జాతర వన ప్రవేశంలో ముగిసింది. గద్దెల వద్ద నుండి డోలు వాయిద్యాల మధ్య సమ్మక్క సారలమ్మ వనంలోకి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, ములకాల కొమురయ్య, కాంపల్లి రాయలింగు, మల్లెత్తుల శ్రీనివాస్, తుంగ నర్సయ్య, నేర్వట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధి, రానున్న పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. సీఎంను కలిసివారిలో ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడు నరేందర్‌రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ రాజేశ్వర్, మాజీ మేయర్ రామ్మోహన్ ఉన్నారు.

## సాన్విలో ఫేర్‌వెల్ హంగామా




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎర్రంశెట్టి మునిందర్, డైరెక్టర్ సిరిపురం ప్రసాద్, తెలంగాణ సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్ రెండ్ల రాజేష్‌లు విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఉత్సాహాన్ని రేకేత్తించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాహిత యాత్రను

## బిజేపి శ్రేణులు విజయవంతం చేయాలి

- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం కేంద్రం నుండి ఈనెల 26 సోమవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ రెండో విడత ప్రజాహిత యాత్రను ప్రారంభిస్తారని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీజేపీ శ్రేణులు, ప్రజలు యాత్రను సక్సెస్ చేయాలని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు కోరారు. శనివారం ఆయన కరీంనగర్‌లో రెండవ విడత ప్రజాహిత యాత్రను ప్రారంభించడానికి తగిన చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సగటున 10 గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో బండి సంజయ్‌కు యాత్ర కొనసాగుతుందన్నారు. 26 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ప్రజాహిత యాత్రను ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనసాగిస్తారన్నారు.

## అండర్ పాస్ పనులను వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని తనుగుల - విలాసాగర్ రైల్వే ఎల్‌సి నంబర్ 26 వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులను ఈనెల 26 సోమవారం రోజున దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అమృత్ భారతదేశం పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరావృద్ధి, రోడ్డు, ఓవర్ బ్రిడ్జీ, అండర్ పాస్ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఉదయం 10.30 గంటలకు వర్చువల్ గా శంఖుస్థాపన చేసే పనుల్లో జమ్మికుంట మండలంలోని తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ ఉందనన్నారు. అండర్ పాస్ నిర్మాణంతో ప్రజలకు, రైతులకు, వ్యాపారస్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న యుప్ టివి అధినేత



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్థులు విరాళాలతో గ్రామంలో శనివారం నుండి గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం ప్రారంభమైంది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి గ్రామానికి రాగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన వంతుగా 25వేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యతో పాటు గ్రామస్థులు ముడిక కుమార్, అమ్ముల రాజు, రెడ్డి శరత్ రెడ్డి, మండల కొమురయ్య, గాజుల రాము, రాజకొమురయ్య, బినవేన రాజయ్య, ఎడెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసమే బిజెపి సిబిఐ డ్రామా

### జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కవితను రాజకీయంగా బద్‌నాం చేసి,లబ్దిపొందాలన్నదే బిజెపి లక్ష్యం,ఎమ్మెల్సీ కవిత నిందితురాలు కాదు ,కేవలం బాధితురాలు మాత్రమే.బిజెపి అడుగులకు మడుగులొత్తకపోతే కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు.బెదిరింపులు బిఆర్ ఎస్‌కు కొత్తకాదు ధైర్యమే మా ఆయుధమని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి పార్టీ తెలంగాణలో గెలిచే పరిస్థితి లేదన్న విషయాన్ని గుర్తించి,బిఆర్‌ఎస్‌పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్సీ,మాజీ ఎంపి కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కుట్రలకు తెరలేపిందన్నారు.లేని లిక్కర్‌స్కామ్ పేరిట ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్సీ కవితను ఇబ్బంది పెట్టిన బిజెపి,ఎన్నికల తరుణంలో మరోసారి సిబిఐ విచారణ పేరిట సిఆర్‌పిసి 41 నోటిసులందరూ బద్‌నామ్ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.బిజెపి ప్రభుత్వం గత పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై,ప్రజాప్రతినిధులపై వేధింపు చర్యలకు పాల్పడుతూనే ఉందన్నారు.అయిన ఈడి ముందు హాజరై అన్ని వివరాలు తెలియజేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు.ఫోన్లు ధ్వంసం చేశారన్న పుకార్లు పుట్టించి బద్‌నాం చేశారని,అయిన కవిత సెల్‌ఫోన్లు దర్యాప్తు సంస్థలు అప్పగించి తన నిజాయితీని ప్రదర్శించారన్నారు.భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన ప్రాథమిక హక్కులకు అనుగుణంగా విచారణ నిర్వహించాలనిఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారని,కోర్టులో ఆ అంశం ఉండగానే బిజెపి ఫ్రభుత్వం ఈ సారి ఈడికి బదులుగా సిబిఐని ఉసిగొల్పడం విడ్డూరంగా ఉందన్నారు.స్వేచ్ఛను కోరేవారు,లౌకికవాదాన్ని,ప్రజాస్వామ్యాన్ని కోరేవారందరూ బిజెపికి శత్రువులే అన్నారు.లేదని,బిజెపి ఆరోపణలకు తెలంగాణ ప్రజాక్షేత్రంలోనే సమాధానం చెబుతామన్నారు.వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని,రాజకీయ లబ్ధిపొందాలనే ఆలోచనను ఇప్పటికైనా బిజెపి విడనాడాలన్నారు.

## చిల్వాకోడూర్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
మండలంలోని చిల్వాకోడూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున దేవుని గంగాస్నానం, శనివారం రోజున జోగు ఎత్తుట,ఆదివారం పోచమ్మ బోనాలు,సోమవారం జోగు ఎత్తుట,మంగళవారం పట్టుదని, లందా, బోనాలు,బుధవారం రేణుక ఎల్లమ్మ, సత్యజమద్గ్నముని కళ్యాణం,గురువారం నాగవెల్లి,జోగు ఎత్తుట,బోనాలు,శుక్రవారం రోజున నాగవెల్లి ,పట్నం,కళ్యాణంతో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ముగుస్తా యని,గౌడ సంఘం అధ్యక్షులు దాసరి గంగయ్య,ఉపాధ్యాక్షులు గుండి చిన్న కొమురయ్యలు తెలిపారు.




## తెలంగాణ రైతు రక్షణ సమితి మండల అధ్యక్షునిగా నూనె రమేష్..



**కమలాపూర్, ప్రభాత వార్త:**
తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు ఆదేశాల మేరకు శనివారం కమలాపూర్ మండల అధ్యక్షుల నియామకం జరిపారు. కమలాపూర్ మండలం అధ్యక్షునిగా శనిగరం గ్రామానికి చెందిన నూనె రమేష్ ని మండల అద్యక్షునిగా ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... నా నియమాకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావుకు, జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## కమనీయం...రమణీయం...శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం.



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని బొమ్మల గుడి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం... రమనీయంగా ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శనివారం 85వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం ఆలయ ట్రస్టీలు అయిన కొండూరు కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమిషన్‌కు నివేదించాం

### తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
వేతన సవరణ కమిషనర్ శివ శంకర్‌ను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో కలిసి వేతన సవరణలో ఆమోదించవలసిన అంశాలపై నివేదికను సమర్పించినట్లు ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.నివేదికలోని అంశాలను పెన్షనర్ల సమాచారం కోసం వివరించారు.ఫిట్మెంట్ 40 శాతం తగ్గకుండా ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న 3 డిఎలను విడుదల చేయాలని,గ్రాట్యూటీ 16 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని,అడిషనల్ ఖ్వాంటము పెన్షన్ 65 ఏళ్ల వారికి 15 శాతం అదనంగా చెల్లించాలని,ఇట్టి పెన్షన్ 65 ఏళ్ల నిండిన మొదటి తేదినే చెల్లించాలని, అంత్యక్రియలకు రూ.50 వేలు మంజూరు చేయాలని,ఈ కుబేర్ పథకం రద్దు చేయాలని, ఆరోగ్య కార్డులు వేములవాడ, భద్రాచలం, యాదాద్రి దేవాదాయ పెన్షనర్లకు, గ్రంథాలయ, వాటర్ వర్క్స్,మార్కెట్ కమిటీల,సహకార సంస్థలు, సింగరేణి కాలరీస్ పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షనర్స్ మాదిరిగా ఇవ్వాలని,1 శాతం కంట్రిబ్యూషన్‌తో పరిమితి లేకుండా అన్ని కార్పొరేట్,ప్రభుత్వ నిమ్స్ తదితర ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించేలా ఉత్తర్వులు జారీచేయాలని,వైద్య అలెవెన్సులు రూ.2 వేలు ప్రతినెలా చెల్లింపునకు,తదితర ప్రయోజన డిమాండ్స్‌తోకూడిన నివేదిక వేతన సమరణ కమిషనర్‌కు అందించినట్లు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,ప్రధానకార్యదర్శి నవనీతరావు,కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

# కమనీయం... రమణీయం...

**శ్రీ గోవిందరాజుల స్వామి కల్యాణం**

**- భారీగా తరలి వచ్చిన భక్తజన సందోహం**

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ గోవింద రాజుల స్వామివారి కల్యాణాన్ని శనివారం



వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గుట్టపై నుంచి



స్వామివారి ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో కల్యాణ మండపంకు తీసుకు వచ్చి కల్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవింద రావు దంపతులు సమర్పించారు. కల్యాణ వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి లక్ష్మీనరసింహ రావు, జడ్పీటిసి నాగం కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు పొన్నాల శ్రీనివాస రావు, తిప్పని శ్రీనివాస్, చింతపంటి రామస్వామి, మ్యాకల ఎల్లయ్య, ఎగోళం



శ్రీనివాస్, లింగంపల్లి కరుణాకర్, బొల్లిపల్లి చిరంజీవి, మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, లింగారెడ్డి, దుమ్మ అంజయ్య, రమేష్ రావు, లోకబాపు రెడ్డి, మాదాసు వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మెజిషియన్స్ డే వేడుకల్లో పలువురికి సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకల సందర్భంగా పలువురికి ఘన సత్కారం చేశారు. ముందుగా పిసి సర్కారు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హైదరాబాద్, కరీంనగర్, గోదావరిఖని, బెల్లంపల్లి, జగిత్యాల, వేములవాడ, రాయికల్,



పోతనకాలనీ, గంగాధర, వరంగల్, జనగామ నుంచి సుమారు 25 మంది మెజిషియన్స్ కార్యక్రమానికి హాజరు కాగా, కరీంనగర్‌కు చెందిన మద్రిపల్లి శ్రీజ, ముల్కల కాంతయ్యను ఇంద్రజాల ప్రజ్ఞా పురస్కార్‌తో సత్కరించి, మెజిషియన్లను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొట్టె సదానందం, ప్రచార కార్యదర్శి దేవసాని ధర్మయ్య, నిర్వాహకులు గద్దల శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్, ఇంద్రజాలికులు మేజిక్ రాజా, బండి శంకర్, వంశీ, జక్కని రాజు, మేజిక్ హరి, నరేన్, దీకొండ సత్యం, అలాడిన్, కెఎస్‌చారి, నవ్యతేజ, రిషీంద్ర, ఆనంద్, జెకె ఎవాంజలిన్, అర్జున్, కత్తుల కిషన్ తదితరులున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి, బుగ్గ రాజరాజేశ్వర తండా, దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీలో 13లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు చీటి లక్ష్మణ రావు, ఎంపిపి పిల్లి రేణుక కిషన్‌లు శనివారం భూమి పూజ చేశారు. అక్కపల్లి సిసి రోడ్డుకు 5లక్షలు, బుగ్గ రాజరాజేశ్వర తండా సిసి రోడ్డుకు 3లక్షలు, దేవునిగుట్ట తండా గ్రామ పంచాయతీ సిసి రోడ్డుకు 3లక్షల రూపాయలతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,



మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడిది రాజేందర్, గుండాడి రాంరెడ్డి, నేవూరి రవీందర్ రెడ్డి, కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, కొమిరిశెట్టి తిరుపతి, జి.మల్లేశం, బానోతు రాజు నాయక్, గుర్రపు రాములు, గంట బుచ్చ



గౌడ్, చెన్నిబాబు, నరసింహ రెడ్డి, మర్రిచెన్నారెడ్డి, రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రాజు నాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నవీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు రాంసింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, మాలో దినేష్, లక్ష్మణ్, బూర్క శ్రీను, తార్య నాయక్, సోషల్ మీడియా రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎస్సీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు మార్చి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికేట్, ఒక సంవత్సరం నిడినటువంటి ఆదాయం సర్టిఫికేట్, డిగ్రీ సర్టిఫికేట్, వయస్సును తెలిపే పదో తరగతి సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటో గ్రాఫ, అంగవైకల్యం సర్టిఫికేట్ (వర్తించే వారికి మాత్రమే)లను సిద్ధం చేసుకొని, స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



చందుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బీరాజ్ కనకరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగంపల్లి అజయ్, సంతపూరి బాలు, మల్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎంపిడిఓగా శశికళ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఎంపిడిఓగా వై.శశికళ శనివారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి ఎంపిడిఓగా పని చేసిన రవీందర్ జగిత్యాల జిల్లా ధర్మపురికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కోనరావుపేట ఎంపిడిఓ శశికళకు



అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ పది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓకు స్వాగతం పలికారు.

## సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్స్, ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని, మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడి ఎవరైనా తమ అకౌంట్ నుంచి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి, వివరాలను అందచగలిగితే సైబర్ నేరగాళ్ల ఖాతాల నుంచి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుల్స్ ఓ.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులున్నారు.

# ముగిసిన వనదేవతల జాతర



మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వేగురుపల్లి-నీరుకుల్ల, కొండపల్కల, దేవంపల్లి, లింగాపూర్ గ్రామాలలో నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం ముగిసింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చే వనదేవతల సమ్మక్క, సారలమ్మ జాతర నాలుగురోజులపాటు అత్యంత వైభవంగా కొనసాగుతూ ముగిసింది. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపై చేరుకుంది. శుక్రవారం వనదేవతలకు భక్తుల మొక్కులు చెల్లింపు, జాతర శనివారం జనవాసంలో నుండి వనదేవతలకు ప్రత్యేక పూజలు చేపట్టి తిరిగి వనప్రవేశం చేశారు. నాలుగురోజులపాటు కొనసాగే జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం కమిటీ చైర్మన్‌లు చల్లపల్లి నరసయ్యగౌడ (వేగురుపల్లి), శ్రీనివాస్‌రెడ్డి (కొండపల్కల), శంకర్(దేవంపల్లి), దేవేందర్‌రావు (లింగాపూర్) ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు కుటుంబ సమేతంగా తరలి వెళ్లి మన దేవతలైన సమ్మక్క, సారలమ్మ లను దర్శించుకుని పిల్లాపాపలు పాడి పశువులు పంటపొలాలు అందర్ని ఆయూరారోగ్యాలతో జీవించేలా చల్లగా చూడు తల్లి అంటూ భక్తులు ఎత్తు బంగారం, చెల్లించుకున్నారు. జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడంతో కమిటీ సభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# చొప్పదండి వార్త



## విజయ సంకల్ప బస్ యాత్ర విజయవంతం చేయాలి

### పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్



గంభీరావుపేట, ప్రభాతవార్త: మార్చి 2న జరిగే విజయ సంకల్ప బస్ యాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ పార్లమెంట్ కో- కన్వీనర్ ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన మండల బూత్ స్థాయి అధ్యక్షుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజయ సంకల్ప బస్ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు వాజీద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, నాయకులు కోడె రమేష్, దుంపటి యెల్లేందర్, విగ్నేష్‌గౌడ్, సీనియర్ నాయకులు లక్కిరెడ్డి రాజిరెడ్డి, సర్వోత్తం, రాజుగౌడ్, నాగరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కుక్కల దాడికి 15 గొర్రెల మృతి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని తూర్పువాడ గొర్రెల మందలో కుక్కల దాడికి 15 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ మేరకు కుక్కలు మందలోని పిల్లలున్న గూటిలో చొరబడి 15 గొర్రెలను తీవ్రంగా గాయపరిచాయి. ఇందులో 20 ఐలయ్యకు చెందిన ఐదు గొర్రె పిల్లలు బండారి రాజమల్లుకు చెందిన నాలుగు గొర్రె పిల్లలు భూమయ్యకు చెందిన మూడు గొర్రె పిల్లలు, కచ్చు అంజయ్యకు చెందిన మూడు గొర్రె పిల్లలు ఉన్నాయి. పశు వైద్యులు వచ్చి వైద్యం అందించిన గొర్రె పిల్లలు మృతి చెందాయి. గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ నిట్టు శ్రీనివాస్, వెటర్నరీ రైతులు సహాయ చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. కుక్కల వల్ల తమ గొర్లు చనిపోతున్నాయని వారు ఆవేదన చెందారు. మృతి చెందిన గొర్రె పిల్లలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని డైరెక్టర్ నిట్టు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. కుక్కల బెడద లేకుండా పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి

### - మంత్రిని కలిసి వినతిపత్రం

### అందచేసిన ఎమ్మెల్యే



పాలకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని కోరుతూ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన బాధిత రైతులకు, అదేవిధంగా పాలకుర్తి రిజర్వాయర్ బొమ్మెర గ్రామంలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందేలా చూడాలని రెవెన్యూ గృహనిర్మాణ సమాచార, పౌరసంబంధాల శాఖ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి బాధిత రైతులను ఆదుకుంటామని, నష్టపరిహారం అందేలా చూస్తానని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## కళ్లకు గంతలు కట్టుకుని అయోధ్యకు బైక్ యాత్ర

### గంభీరావుపేటకు చేరిన బైక్ యాత్ర భక్తులు



గంభీరావుపేట, ప్రభాతవార్త: కళ్లకు గంతలు కట్టుకుని అయోధ్యకు మోటార్ సైకిల్‌పై బయల్దేరిన భక్తులు శనివారం గంభీరావుపేటకు చేరుకున్నారు. శుక్రవారం ముచ్చింతల్ హైదరాబాద్ నుండి మొదలయిన మెజీషియన్లు మారుతి జోషి, రామకృష్ణల బైక్ యాత్ర కామారెడ్డి మీదుగా మండల కేంద్రానికి చేరుకుని, మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం బైక్‌పై యాత్ర కొనసాగించారు. ఆయోధ్య వరకు దాదాపు 1600 కిలోమీటర్లు బైక్‌పైనే యాత్ర కొనసాగించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి నిత్యం కళ్ళ, కాళ్ల ఉండి కూడా ఎంతో నిర్లక్ష్యంగా నడుపుతుండే ఈ రోజుల్లో, కళ్లకు గంతలు కట్టుకుని అయోధ్య వరకు బైక్ యాత్ర కొనసాగించడం పట్ల పలువురు వారిని అభినందిస్తున్నారు.

## బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా రాజావెంకటనరసింహారెడ్డి

జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ యువమోర్చ జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగా రాజా వెంకట నరసింహారెడ్డి నియమితులయ్యారు. జనగామ జిల్లాకేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి భారతీయ జనతాపార్టీ యువమోర్చ జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగా రాజా వెంకట నరసింహారెడ్డిని నియమిస్తు నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా రాజా వెంకట నరసింహారెడ్డిమాట్లాడుతూ తనపై విశ్వాసంతో యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి, అదేవిధంగా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి భారతీయ జనతాపార్టీ బలోపేతానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. కాగా, రాజా వెంకట నరసింహారెడ్డి విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకునిగా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు.

## కాల్పులు జరిపిన పోలీసులను కఠినంగా శిక్షించాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : ఢిల్లీలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టభద్రత కోసం పోరాడుతున్న పంజాబ్ హర్యానా రైతులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక రైతు మరణించడంపట్ల పోలీసుల చర్యను ఖండిస్తూ వారిని కఠినంగా శిక్షించాలని బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ డిమాండ్ చేశారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా పుప్పాల వేణు

రఘునాథపల్లి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పుప్పాల వేణు బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమిస్తు జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పుప్పాల వేణు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ, మండల, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కడియం

జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడైన రాకేష్‌రెడ్డి-మౌనిక వివాహానికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జనగామ జిల్లాకేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, నాయకులు చెంచు రమేష్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో చోరీ

### - రూ.1.74లక్షల వస్తువుల అపహరణ

రఘునాథపల్లి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్ దగ్గరలో ఆరు ఇండ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పార్వతు యాదగిరి ఈనెల 21న ఇంటికి తాళంవేసి మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు వెళ్లారు.

# మహదేవపూర్‌లో కోర్టులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

## -హైకోర్టు జడ్జీకి విన్నవించిన ఎంపిపి రాణిబాయి

కాళేశ్వరం(మహదేవ్‌పూర్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మారుమూల అటవీ ఆదివాసీ ప్రాంతమైన పాత తాలుక కేంద్రమైన మహదేవపూర్‌లో సబ్‌కోర్టు, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్ రాజేశ్వరరావుకు మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం మహదేవపూర్ పాత ఎంపిడిఓ కార్యాలయంలో కోర్టు ఏర్పాటు కోసం హైకోర్టు న్యాయమూర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావును ఎంపిపి దసిలిపట్టు శాలువాతో సన్మానించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నిజాం సర్కారు



మహదేవపూర్‌లో కోర్టు, పోలీస్‌స్టేషన్, నీటిపారుదల శాఖ కార్యాలయం, పట్టు పరిశ్రమ కార్యాలయం ఏర్పాటు చేసిందని, మహదేవపూర్ పంచాయతీ సమితి నుంచి కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాలు విడిపోయాయని, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని ఆదివాసీ, గిరిజనులకు న్యాయసేవలు అందించేందుకు మహదేవపూర్‌లో కోర్టులు ఏర్పాటు చేయాలని ఎంపిపి రాణిబాయి-రామారావు విజ్ఞప్తి చేశారు. సబ్‌కోర్టు, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కోసం అవసరమైన భవనాలను ఏర్పాటు చేస్తామని హైకోర్టు న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. కోర్టు ఏర్పాటు కోసం పాత ఎంపిడిఓ కార్యాలయంతో పాటు మాడా కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం న్యాయశాఖకు కేటాయిస్తామని ఎంపిపి హైకోర్టుకు న్యాయమూర్తికి విన్నవించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లా జడ్జీలు, జూనియర్ జడ్జీలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐ రాజేశ్వరావు, ఎస్సై కె.ప్రసాద్, ఇంచార్జ్ తాసీల్దార్, ఐకేపీ ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో హైకోర్టు జడ్జీ

కాళేశ్వరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జీ నామవరపు రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారికి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారివెంట జిల్లా కోర్టు జడ్జీలు, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌లు ఉన్నారు.

# అన్ని గ్రామాలలో నర్సరీ పనులను పూర్తి చేయాలి

## -మొక్కలకు ప్రతి రోజు రెండు పూటల నీరందించాలి
## -కూలీలు కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలి
## -కాటారం యంపిడిఓ అడ్డూరి బాబు

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని నర్సరీ మల్టీ లేయర్ ప్లాంటేషన్ చిన్న ఊటకుంట పనులను కాటారం యంపిడిఓ అడ్డూరి బాబు శనివారం పరిశీలించారు. మండలంలోని ధన్వాడ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి షెడ్‌నెట్ ఏర్పాటు చేయాలని కట్టింగ్ ప్లాంట్ గన్నేరు, గులాబి, మందార, పండ్ల మొక్కలు, టేకు మొదలగునవి త్వరగా పెట్టించాలని తెలిపారు. అలాగే అన్ని గ్రామాలలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్‌ను సందర్శించి గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు ప్రతి రోజు నీరు అందించి పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం 85శాతం బ్రతికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న ఊటకుంట పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు పూర్తి చేస్తే, రోజుకు రూ.272వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వారివెంట ఏపిఓ నేరడ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య, వనసేవక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శంకర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

## -ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జర్నలిస్టు శంకర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టు శంకర్‌పై దుండగులు చేసిన పైశాచిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం జర్నలిస్టుపై దాడి చేసిన దుండగులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం ప్రజలు ఎదుర్కోం టున్న సమస్యల్ని పరిష్కరించడానికి తమ కలంతో గలాన్ని వినిపిస్తుంటే వారిపై దాడులు చేయడం సమంజసం కాదని, పనికి మాలిన చర్య అని దుయ్యబట్టారు. ఇలాగే జర్నలిస్టులపై దాడులు కొనసాగితే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని కిరణ్ పేర్కొన్నారు.

# గొప్ప మనసున్న అభిమాన నాయకుడు శ్రీనుబాబు

## -కాటారంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు
## -51కిలోల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ మండలాలైన కాటారం, మహాము త్తారం, మల్హర్ రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం ఘనంగా జరుపుకున్నారు. కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 51కిలోల కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..గొప్ప మనసున్న అభిమాన నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అని అన్నారు. ప్రతి కార్యకర్తను సోదరభావంతో భావించి ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ వెనకుండి శ్రీనుబాబు ప్రోత్సహిస్తాడని తెలిపారు. దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయ సాధన కోసం శ్రీధర్‌బాబు రాజకీయ ఆరంగేటం చేశారని, అదేవిధంగా వారి ఆశయ సాధనకోసం అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకు శ్రీనుబాబు అందుబాటులో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు. శ్రీనుబాబు ఆయురా రోగ్యాలతో, కుటుంబ సమేతంగా ఆనందంగా జీవించాలని భగవంతున్ని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ విభాగాల నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలిమెలలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

కాటారం(పలిమెల), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను శనివారం పలిమెల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ మాట్లాడారు. దివంగత నేత, ఆజాతశత్రువు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అకాల మరణం పొందిన తర్వాత శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని శ్రీధర్‌బాబు రాజకీయాలలోకి ఆరంగేటం చేశారని అన్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో శ్రీనుబాబు ఉండి ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో ముందుంటారన్నారు. కార్యక్రమంలో గుండెబోయిన వెంకటస్వామి, సారయ్య, తోటం శ్రీనివాస్, దాసరి రాజు, మోతె ఉమేష్ యాదవ్, లంగారి ధనరాజు, జనగాం ప్రభాకర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహదేవపూర్‌లో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

కాళేశ్వరం(మహదేవ్‌పూర్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలకేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం మహదేవపూర్ సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతయ్య, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ విలాస్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన గ్రామీణాభివృద్ధి అధికారి

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేష్ సందర్శిం చారు. ఈసందర్భంగా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఏపిఓ నేరడ వెంకన్న, మండల పరిషత్, ఉపాధి హామీ సిబ్బంది శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు.

# మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, పెషెంట్లకు పండ్లు పంపిణీ**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు యువతకు ఆదర్శంగా ఉండే దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మాతశిశు వైద్యశాలలో గర్భిణీలకు, తల్లులకు పండు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక బాలికల పాఠశాల విద్యార్థినిలకు పరీక్షప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ మంచి తనానికి మారుపేరులా అన్నకు తగ్గ తమ్మునిగా ఉంటూ నియోజకవర్గం ప్రజలు ఆపదలో ఉంటే వారికి అండగా ఉండటంతో పాటు వారికి అన్నివిధాలుగా సహాయ సహాకారాలు అందిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్న నాయకుడు శ్రీనుబాబు అని ఆయన అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు అండగా నిలుస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నితానై నడిపించి కాంగ్రెస్ పార్టీ భారీ విజయంలో శ్రీనుబాబు ప్రముఖ పాత్ర పోషించాడని ఆయన అన్నారు. నియోజకవర్గం ప్రజలు ఆనారోగ్యంతో హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి నగరాల్లో ఆసుపత్రిలో ఉంటే వారికి తక్షణం వైద్యసేవలుఅందించే విధంగా చర్యలు తీసుకుంటున్నాడని ఆయన అన్నారు. శ్రీనుబాబు భవిష్యత్తు రాజకీయంలో మంచి స్థానంలో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, యూత్‌కాంగ్రెస్,, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, నాయకులు పెంటరి రాజు, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, నూకల బానయ్య, పర్శవేన మోహన్‌యాదవ్, గోటికార్ కిషన్, కుడుదుల కోటేష్, లైశెట్టి రాజు, అయిలి శ్రీనివాస్, మంథని సత్యం, మంథని సురేష్, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సీపతి బానయ్య మాజీ ఎంపిటిసిలు ఒడ్నాల ప్రవల్లిక, కుడడుల వెంకన్న, మహిళా నాయకురాళ్లు మార్వాక నిహారిక, యెల్లెంకి రాధిక వంశీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అమ్మపరివార్ ఆశ్రమంలో అన్నదానం

మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గోదావరిఖనిలోని అమ్మపరివార్ ఆశ్రమంలో మంథని డివిజన్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కెక్కెర్ల సందీప్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచిడి రవితేజగౌడ్, టి.రాజు, బండ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కాంగ్రెస్ నాయకుల సేవా కార్యక్రమాలు



పాలకుర్తి, ప్రభాత వార్త:

కాంగ్రెస్ నాయకులు శనివారం దుద్దిల్ల శ్రీపాద రావు ట్రస్ట్ చైర్మన్ అయినటువంటి దుద్దిల్ల శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను కన్నాల, బసంత్ నగర్ లో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్ సమ్మయ్య నేతృత్వంలో కన్నాలలో కాంగ్రెస్ నాయకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్ధులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. 14 మంది యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానాన్ని చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కన్నాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అరకాల సతీష్ నేతృత్వంలో రక్తదాన శిబిరం జరిగింది. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్ధులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అంతకుముందు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శీను బాబు దీర్ఘాయుష్షును ఆకాంక్షించారు. శీను బాబు నేతృత్వంలో కన్నాలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# షిర్డిసాయి దేవాలయంలో భక్తులకు అన్నదానం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీ షిర్డిసాయి దేవాయంలో పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమి రోజున ఇక్కడ భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. దీనిలో భాగంగా శనివారం పౌర్ణమిని పురస్కరించుకుని కీర్తిశేషులు మహావాది నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మహావాది సరోజనిదేవి, సుధీర్, సతీష్, విజయ్ లు ఈ అన్నదానం నిర్వహించారు. ఉదయం 6గంటలకు సాయిబాబాకు హారతి మంత్రపుష్పం అనంతరం అర్చకులు ఒజ్జెల సీతారం, రామడుగు శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు మహావాది జలజ సత్యనారాయణ అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## లోడింగ్ కార్మికులకు పదోన్నతి



పాలకుర్తి, ప్రభాత వార్త:

సుదీర్ఘకాలం నుండి లోడింగ్ డిపార్ట్‌మెంట్ లో కార్మికులుగా పనిచేస్తున్న 26 మందికి శనివారం పదోన్నతి లభించింది. కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య 26 మందికి కాంట్రాలోడింగ్ కార్మికుల నుండి వెజ్ బోర్డ్ కార్మికులుగా ఉత్తర్వులు అందజేశారు. లోడింగ్ కార్మికులుగా సుదీర్ఘకాలంగా పనిచేసే వెజ్ బోర్డ్ కార్మికులుగా పదోన్నతి పొందడం పట్ల కార్మికుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సూర సమ్మయ్య మాట్లాడుతూ.... కార్మికులకు సంబంధించిన రేట్ల పెంపుదల, బేసిక్ ల అమలు త్వరలోనే చేపడతామని యాజమాన్యం ఈ విషయముల సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. కార్మికుల పదోన్నతికి సహకరించిన కంపెనీ ఏవిపి గోవింద రావుకు సూర సమ్మయ్య కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## జనగామ జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*



జనగామ జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ భాషా షేక్ శనివారం విధులలో చేరారు. అంతకు ముందుగా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్‌లు నూతన జిల్లా కలెక్టర్‌గా నియమితులైన రిజ్వాన్‌భాషాకు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రధాన సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## డిగ్రీ కళాశాల అడ్మిషన్‌పోస్టర్ ఆవిష్కరణ

*జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*

డిగ్రీ కళాశాల అడ్మిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగిందని జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్రస్థాయిలో (టీజీసీజీటీఏ) డిగ్రీ కళాశాలల అడ్మిషన్ పోస్టర్లను ముద్రించారని తెలిపారు. శనివారం జనగామ పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పోస్టర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందరికి అందాలని, ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ పోస్టర్లను ముద్రించినట్లు తెలిపారు.

## బీజేపీ జనగామ మండల అధ్యక్షులుగా లద్దునూరి మహేశ్



*జనగామ రూరల్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*

జనగామ రూరల్ మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా లద్దునూరి మహేశ్ ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి నియామక పత్రాన్ని అందచేశారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేశ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేసూనత పార్టీ బలోపతానికి కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జనగామ రూరల్ మండల అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, కెవిఎల్ఎన్.రెడ్డి, సరికొండ విద్యాసాగర్‌రెడ్డికి, మార్క ఉపేందర్, కొంతం శ్రీనివాస్, శివరాజ్‌యాదవ్, ఉడుగుల రమేష్ తోపాటు తోటి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## రుద్రవరంలో పాలకవర్గ సమావేశం

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



రుద్రవరం గ్రామంలో పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి ఇంటి పై సోలార్ పలకల ఏర్పాటు చేయడానికి తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగులపాటి కృష్ణదేవ రావు చైర్మన్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## 5కే రన్ వాల్ పోస్టర్ అవిష్కరణ



*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించే 5కే రన్ విజయవంతం చేయాలని డిఎస్పి భీంశర్మ అన్నారు. శనివారం డిఎస్పి కార్యాలయంలో 5కే రన్ వాల్ పోస్టర్‌ను డిఎస్పి భీం శర్మ అవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లాలో మాధక ద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధర్యంలో మార్చ్ 03న 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలు,యువతి,యువకులు విద్యార్థులు,ఉద్యోగస్తుల ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.మొదటి బహుమతి 13 మందికి సైకిల్ బహుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మాధక ద్రవ్యాలు గంజాయి నిర్మూలనకు పోలీస్ వారు తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వామి గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలన్నారు. మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధాలు మాధక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి యెక్క మానసిక స్థితి మానవ జీవితం పై చూపే ప్రభావం మాధ్యక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి యెక్కనాడి వ్యవస్థ పని తీరుపై అవగాహన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ రఘుపతి, సదన్ కుమార్, ఎస్ శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా సంతు గురు రవిదాస్ జయంతి



*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలు మోచే సంఘం అధర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మోచే సంక్షేమ సంఘం అధర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సంతు గుర రాందాస్ బోధనలు ఎంతో గొప్పవాని సమాజాన్ని మంచి మార్గంలో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సామాజికి విభజనను తొలగించడం కొసం వ్యక్తి గత ఆధ్యాత్మిక స్వేచ్ఛ సాధనలో ఐక్యతను ప్రోత్సహిస్తు ఎన్నో పద్యాలు గేయాలు బోధనల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాడు అలాంటి గొప్ప వ్యక్తి సేవలను స్మరించుకుంటూ గొప్పగా జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోచే సంక్షేమ సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు దేవరాజు, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు వితరణ



*రామగిరి-ప్రభాతవార్త*

కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి సభ్యులు గంట వెంకటరమణా రెడ్డి జన్మదినం సందర్భంగా కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి జీవీఆర్ సేన ఆద్వర్యంలో బియ్యం ,మూడువేల రూపాయల నిత్యావసర వస్తువులు ఆ కుటుంబానికి జీవీఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల మారుతి,అనవేన కుమార్,శీలం రాజ్‌కుమార్, శీలం మల్లేష్,రంగు తిరుపతి,శ్రావణ్,ఆసం తిరుపతి పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో స్వీప్ సమీక్ష సమావేశం



*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రామగుండం నియోజక వర్గంలో ఓటరు శాతం పెంచేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన శనివారం ఎన్టీపీసి మిలినీయం హాల్‌లో బిఎల్ఓ సూపర్ వైజర్లకు, డిగ్రీ, పిజి, మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో స్వీప్ యాక్షన్ ప్లాన్ గురించి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం, అంతర్గాం తహాశీల్దార్లు కుమారస్వామి, రాంమోహన్, అంతర్గాం, పాలకుర్తి ఎంపిడిఓ అలీమ్, శశికళ, డిప్యూటీ తహాశీల్దార్లు తిరుపతి, విజయ్ తదితరులున్నారు.

## 29న జరిగే మాదిగ మహాగర్జనను విజయవంతం చేయండి



*గోదావరిఖని, ప్రభాతవార్త.*

టిఎస్ ఎంఆర్‌పిఎస్ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు టిఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు యాసర్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మహాగర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహాగర్జన సభని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి మాదిగ జాతి సోదరులు, యువకులు, విద్యావంతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేశారని, మాదిగలకు వారి నిష్పత్తి ప్రకారం వారికి అందే ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అందించేందుకు వర్గీకరణ అవసరమని అన ఆనరు. కార్యక్రమంలో నాయకులు కొట్టెపల్లి దుర్గాప్రసాద్, వడ్లూరి శ్రీనివాస్, నియోజక వర్గ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఈర్ల ప్రేమ్ కుమార్, మేడి ప్రవీణ్, మహిళా నాయకురాల్లు సుందిళ్ల రేణుక, కండే శ్వేత, రోజా తదితరులున్నారు.

## ఘనంగా యువనేత శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



*రామగిరి-ప్రభాతవార్త*

రామగిరి మండలంలో శనివారం రోజు కాంగ్రేస్ సీనియర్ నేత,శ్రీపాద ట్రస్టు చైర్మన్,మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు యువనేత దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సెంటినరీకాలనీ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరాం గౌడ్ ఆద్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిదంగా మంథని నియోజకవర్గ యువజన కాంగ్రే ఉపాద్యక్షుడు మోత్కూరి అవినాష్ ఆద్వర్యంలో రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు అందజేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు, ,ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు,ఐఎన్‌టీయూసీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో అసిస్టెంట్ చైన్‌మెన్ పరీక్ష నిర్వహణ



*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 2 ఏరియలో సర్వే మజ్దూర్‌గా పని చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులకు అసిస్టెంట్ చైన్‌మెన్ ఎంపికకై పరీక్షను స్థానిక ఎంవిటిసిలో శనివారం నిర్వహించారు. ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ప్రశ్నా పత్రాలను సీల్ ఓపెన్ చేసి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. 3 అసిస్టెంట్ చైన్‌మెన్ ఖాళీలకు గాను సర్వే మజ్దూర్‌గా 3 సంవత్సరాల అనుభవం కలిగిన వారు 9 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష పారదర్శకంగా నిర్వహించి, పరీక్ష నిర్వహించిన రోజునే సాయంత్రం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఫలితాలను నోటీసు బోర్డులో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ఓటూజిఎం బచ్చు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయి, డివైపిఎం వేణుగోపాల్, సీనియర్ సర్వే అధికారి ఫణీంద్ర, ఎంవిటిసి మెనేజర్ శ్రీరంగారెడ్డి, హంప్టీ ఇన్‌చార్జి ఎస్‌డిఎం హుస్సైనీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## నల్లజెండాలతో ఐఎఫ్‌టియు నిరసన



*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

యైటింక్లయిన్‌కాలనీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకన్న, జిల్లా కార్యదర్శి బి.అశోక్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో శనివారం నిరసన తెలిపారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పాశవిక దాడులకు నిరసనగా జాతీయ కమిట పిలుపులో భాగం నిరసన చేపట్టడం జరిగిందని తెలిపారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో కనీస మద్దతు ధర ఎంఎస్‌పి ఇతర రైతు డిమాండ్ల అమలుకై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై రబ్బర్ బుల్లెట్లఓ కాల్పులు జరపడాన్ని ఖండించారు. ఈ కాల్పుల్లో యువ రైతు శుభకరం సింగ్ మరణించడం బాధాకరమని, ఈ చర్యను వారు తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో నాయకులు డి.బుచ్చమ్మ, పి.రమేష్, ఎస్.రమేష్, ఎం.కాంతయ్య, సతీష్, లింగయ్య, ప్రకాష్, ప్రేమ్‌కుమార్, మల్లేష్ తదితరులున్నారు.

## ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు




*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు ఆశయ సాధకుడు, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు సోదరుడు, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటిరాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. తదనంతరం స్పందన హైస్కూల్‌లో విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల సదానందం, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, అనుము రాములు, మార్క రాజు, వికాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మోతుకు అవినాష్, శంకర్ నాయక్, మాస్ తిరుపతి, తిరుపతి నాయక్, రమేష్, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు మంజూరు

**మొదటి పేజీ తరువాయి..**




పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కేంద్రం నుండి మంచిర్యాల జిల్లా చెన్నూ ్నరు నియోజకవర్గం కేంద్రానికి చేరుకోవటానికి మంథని గోదావరి నదిపైన వంతెన నిర్మాణానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ వంతెన నిర్మాణానికి ఎటువంటి సాంకేతిక కారణాలు అడ్డులేకుండా చూసి నిదులు మంజూరు చేయించారు. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు అంటూ జనవరి 17న 'వార్త' దిన పత్రిక కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. కాగా ఇక్కడ వంతెన నిర్మాణం చేస్తే మంథని - చెన్నూరు పట్టణాల మధ్య దూరం తగ్గటంతో పాటు అంతరా ష్ట్ర రహదారి అయిన జగ్దల్‌పూర్ హైవేకు ఈరోడ్డును అను సంధానం కానున్నది. మంథని గోదావరితీరంలో వంతెన నిర్మాణం చేపట్టాలని గత కొన్ని సంవత్సరాల నుండి ఈప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టుతునే మంథని ప్రాంతంలో వ్యాపార వాణిజ్య కార్యక్రమాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్వం మంథని గోదవరినది తీరం దాటి అవతలివైపు నుండి శివ్వారం పొనూరు, వేలాల తదితర గ్రామాల ప్రజలక మంథనికి వ్యాపార నిమిత్తం వచ్చేవారు ఎప్పుడైతే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగింది గోదావరిలోనీటి నిల్వ చేయటంతో రాకపోకలు నిలిచిపోవటంతో పాటు వ్యాపారా కార్యక్రమాలు ఆగిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పాటు కీలక మంత్రిత్వ శాఖలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలనే సంకల్పంతో ఉండటంతో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో తయారు చేయించి ప్రభుత్వం ద్వార రూ.125కోట్లు మంజూరు చేయించినట్లు తెలిసింది. మంథని గోదావరి నదిలోకి వెళ్లే దారిలోనే నిర్మాణం చేయాలా లేక సూరాభాండేశ్వరస్వామి దేవాలయం పక్కన ఉన్న గోదావరి తీరంలో వంతెన నిర్మాణం చేపట్టాలో ఎక్కడైతే బాగుంటుంది అనే అంశంపైన ఇంజనీరింగ్ అదికారులు పూర్తి నివేదికను మంత్రి శ్రీధర్‌బాబు ద్వార ప్రభుత్వం దృష్టికి తీసెకెళ్లినట్లు తెలిసింది. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం ఏర్పాటు చేస్తే చెన్నూరుకు దాదాపు 25కిలోమీటర్ల మేరకు దూరం తగ్గనున్నది. ప్రస్తుతం చెన్నూరుకు వెళ్లాలంటే గోదావరిఖని నుండి జైపూర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ వంతెన నిర్మాణం పూర్తి అయితే చెన్నూరు కు కేవలం అరగంలో చేరుకునే వీలుంటుంది. దీనితో చెన్నూరుతో వ్యాపార వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయి. మంథనిలో వ్యాపార సంస్థలకు ఈ వంతెన నిర్మాణంతో మహార్థశ పట్టే అవకాశం ఉంటుంది. తిత్వరలో మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు చర్యలు తీసుకోనున్నారు ఈ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తుంది. రెండుజిల్లాల మద్య ఏర్పాటు కానున్న ఈ వంతెనతో రెండు ప్రాంతాల ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగాల ఉండనున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనలో నుండి ఉద్భవించిన మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం త్వరిత గతిన కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 125కోట్లు మంజూరు చేసిన విషయం తెలియటంతో మంథని ప్రాంత ప్రజలు ముఖ్యంగా వ్యాపారస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జడ్జీ నీలిమ



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శనివారం జగిత్యాల కోర్టు జడ్జి నీలిమ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంక్షేమాధికారులతో ఎజిఎం పర్సనల్ సమీక్ష



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సంక్షేమాధికారులతో ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ శనివారం సమీక్షించారు. ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్స్ లలో పని చేస్తూ విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగుల గురించి, ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్, డిజిటలైజేషన్, సిఎంపిఎఫ్ నామినేషన్లు, పెండింగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై అన్ని గనుల సంక్షేమాధికారులతో ఎజిఎం సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నరేన్ చక్రవర్తి, సీనియర్ పిఒలు బంగారు సారంగపాణి, శ్రావణ్‌కుమార్, హనుమంత రావు, గణేష్, రవీందర్, ఫిరోజ్ ఖాన్, సంక్షేమాధికారి ఇక్బాల్ షరీఫ్ తదితరులున్నారు.

# బోధన్ చక్కెర ఫ్యాక్టరీ సందర్శించిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు తెలంగాణాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తాం అని మాట ఇచ్చిన కారణంగా బోధన్ చక్కెర ఫ్యాక్టరీ సందర్శించిన ఐటి మంత్రి శ్రీధర్‌బాబు, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలకు మెట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఘన స్వాగతం పలికారు.కాగా టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు మంత్రి శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు కాంగ్రెస్ శ్రేణులు ఘన సన్మానం చేశారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీని అతి త్వరలోనే ప్రారంభిస్తామని దీనిని ఒక కమిటీ వేయడం జరిగిందని రైతులకు, కార్మికులకు మంచి రోజులు రానున్నట్లు తెలిపారు. త్వరలో ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యా క్టరీని సందర్శించాలని మెట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కూన గోవర్ధన్, కల్లెడ గంగాధర్, యండి జాఫర్, వెంకటగిరి, మామిడి రాజశేఖర్, ఆనందరెడ్డి, లోక ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా సెక్రటరి చీమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి వసతి గృహాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష



**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** మెడికల్ కాలేజి,వసతి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శనివారం రోజున జగిత్యాల పట్టణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల భవనముల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.అవసరమైన ముడిసరుకు తెప్పించాలని, సమయానికి నిర్మాణ పనులు పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్డీవో శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు,కళాశాల ప్రిన్సిపల్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమకు అండగా ఎస్ఆర్‌కె పాల డైరీ.. ఎస్ఆర్‌కె పాల డైరీ వ్యవస్థాపకులు తిరుపతి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పాడి పరిశ్రమకు అండగా ఎస్ఆర్‌కె పాల డైరీ ( శివరామకృష్ణ పాల డైరీ ) ఉంటుందని ఎస్ఆర్‌కె పాల డైరీ వ్యవస్థాపకులు బండారి తిరుపతి అన్నారు. పాల ఉత్పత్తిదారులకు అండగా శివరామకృష్ణ (ఎస్ఆర్‌కె) పాల డైరీ ఉంటుందని ఎస్ఆర్‌కె పాల డైరీ వ్యవస్థాపకులు బండారి తిరుపతి అన్నారు. జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా దాదాపు 22 కోట్ల వ్యయంతో అత్యుత్తమమైన యంత్ర సామాగ్రితో నిర్మించిన ఎస్ఆర్‌కె పాల డైరీని శనివారం వ్యవస్థాపకులు బండారి మారుతి, వారి కుమార్తె శివాత్మిక, కుమారుడు శివరామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో తాను కూడా పాల వ్యాపారం చేశానని, పాడి రైతుల కష్టాలు తనకు తెలుసునని, వారికి అండగా ఉండాలనే



ఉద్దేశ్యంతోనే ఈ డైరీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డైరీలో నిరుద్యోగులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఎస్ఆర్‌కె నుండి వచ్చే పాల డైరీ లో అత్యధిక క్వాలిటీ అతి తక్కువ ధరలతో మిల్క్ ప్యాకెట్లు, పెరుగు, నెయ్యి లాంటి ఉత్పత్తులన్ని త్వరలో బయటకు వస్తాయని, ప్రతినిత్యం 1,30,000 లీటర్ల పాలను ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ టీ ప్రోమోను విడుదల చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాలలో తెలంగాణ టీ సంస్థలను ఏర్పాటు చేసి అందులో పనిచేస్తున్న ఉద్యోగులను తమ సంస్థలో భాగస్వాములుగా చేస్తామని మారుతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్ ఉపాధ్యక్షులు మోహన్ రావు, జిల్లా అధ్యక్షులు నరసింహ రావు, గర్రెపల్లి రాజమౌళి, సీఈవో కృష్ణా రావు, ఏజీఎం భాస్కర్, జీఎం మధు, ఆర్ఎం సురేష్, ముకుంద రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారిణి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వెంపల్లి , మొగిలిపేట్, రాఘవపేట్ గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను శనివారం జిల్లా వ్యవసాయాధికారిణి బి.వాణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా ఎరువుల దుకాణాల యాజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఈఒ. జగిత్యాల వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుకాణాలలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎరువుల దుకాణాల లైసెన్స్ కాపీలను ప్రదర్శనగా ఉంచాలన్నారు. విక్రయించే ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాల వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేసుకోవాల ని సూచించారు. ఎరువుల అమ్మకాలను ఈ పాస్ బయోమెట్రిక్ పద్దతిలోనే విక్రయా లు జరపాలన్నారు. ఆమె వెంట వ్యవసాధికారిణి లావణ్య ఉన్నారు.

